PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 47, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 07 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి



● పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆందోళన వ్యక్తంచేశారు.

పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ఆందోళన వ్యక్తంచేశారు.ఇన్నాళ్లు తమకు మిగతా 2లో

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి



● ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులు చేసింది. మిగతా 2లో

## 'అందుకే వైఎస్ జగన్ మావిగన్ పేరు సూచించారు'

వైఎస్సార్‌సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు.
అమరావతి పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారంటూ దుయ్యబట్టారు
గ్రీన్ జోన్ పేరు చెప్పి చంద్రబాబు.. రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు.
టీడీపీ ఏడేళ్ల పాలనలో విజయవాడకు ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి" అంటూ వెల్లంపల్లి డిమాండ్ చేశారు.




వైఎస్సార్‌సీపీ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా? అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతి పేరుతో ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారంటూ దుయ్యబట్టారు. గ్రీన్ జోన్ పేరు చెప్పి చంద్రబాబు.. రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. టీడీపీ ఏడేళ్ల పాలనలో విజయవాడకు మిగతా 2లో

## భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి..

# ప్రతి నీటిబొట్టు బంగారుకణం

★ సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణగా ఎన్డీయే ప్రభుత్వం నిలుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు.

★ రాయలసీమ ప్రాంతాన్ని పండ్ల తోటల హబ్‌గా మార్చడమే కాకుండా, సాగునీటి భద్రత ద్వారా ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

★ 'సాగునీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

★ రాయలసీమ ప్రాంతాన్ని పండ్ల తోటల హబ్‌గా మార్చడమే కాకుండా, సాగునీటి భద్రత ద్వారా ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

**సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణ బీజేపీ**

**మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నెంబర్ వన్**

**పోలవరం విజన్ 2027**

**ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని: అమరావతి**




సోమవారం అనంతపురం జిల్లాలో నిర్వహించిన 'సాగునీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి పొదుపు, సాగునీటి ప్రాజెక్టులు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

నీటి బొట్టు - బంగారు కణం

ప్రతి నీటి బొట్టు విలువను అందరూ గుర్తించాలని, భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. గతంలో తాము ప్రవేశపెట్టిన ఇంకుడు గుంతలు, పంటకుంటలు, 'నీరు-మీరు', 'నీరు-ప్రగతి' వంటి పథకాలు భూగర్భ జలాల పెంపునకు ఎంతో దోహదపడ్డాయని గుర్తుచేశారు. మిగతా 2లో

## రాష్ట్రానికి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హె చ్ పీ వీ టీకా



❄ 3.45 లక్షల్లో ఇప్పటికే 33.19% మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ

❄ ఇప్పటికే 1.14 లక్షల మందికి వ్యాక్సిన్ పంపిణీ

❄ మొత్తం 3.81 లక్షల డోసుల వాక్సిన్ రాక

❄ కొనసాగుతున్న వ్యాక్సిన్ కేంద్రాలు

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హె చ్ పీ వీ వ్యాక్సిన్ ను పంపించింది. గర్భాశయ ముఖ ద్వార (సర్వైకల్ క్యాన్సర్) బారి నుంచి తప్పించేందుకు 14-15 ఏళ్ల బాలికల కోసం కేంద్రం తొలివిడత కింద గత నెలలో 1,90,800 డోసుల హెచ్‌పీవీ వ్యాక్సిన్ ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్ ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు మిగతా 2లో


## పేలుడులో గాయపడ్డ కానిస్టేబుళ్లకు అండగా ఉంటాం

**పోలీసులకు ధైర్యం చెప్పిన మంత్రి**

● ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన హోం మంత్రి

● కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు.

● మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీసులకు ధైర్యం చెప్పారు .



అమరావతి : కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మిగతా 2లో

## శత్రు దేశాలు కూడా మన దేశంపై దాడి చేసేందుకు భయపడుతున్నాయి: మాధవ్

**విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకం**


● విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.

● విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగురవేసి.. నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు



విచ్ఛిన్నకర రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకమని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ముందు జెండా ఎగురవేసి.. నాయకులు, మిగతా 2లో

## అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తాం



⌘ ఆయనను జైలుకు పంపుతాం: అసోం సీఎంపై రాహుల్ ధ్వజం

⌘ ల్యాండ్ ఏటీఎం కుంభకోణం

⌘ అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు.

⌘ ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని ఆరోపించారు. మిగతా 2లో

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ



▶▶ బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

▶▶ భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా 2లో

## మావిగన్ ప్రతిపాదనతో చంద్రబాబు అవినీతి

# కోటలు బద్దలవుతున్నాయి.

➤ ఏబీఎన్ రాధాకృష్ణా.. నీ కౌంట్‌డౌన్ మొదలైంది

➤ వైయస్. జగన్ 'మావిగన్'పై ప్రజల్లో విస్తృత చర్చను చూసి కూటమి నేతల్లో వణుకు మొదలైంది.ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎల్లో మీడియా జడలు విప్పి రాక్షస విన్యాసాలు చేస్తోంది.

➤ మావిగన్ చర్చను అడ్డుకోవడానికి క్షుద్ర విద్యలన్నీ ప్రదర్శిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారు.

➤ వైయస్. జగన్ ని దూషిస్తేనే ఎమ్మెల్యేలకు ర్యాంకింగ్ పెరుగుతుందని చంద్రబాబు టార్గెట్ పెట్టారు.

➤ అవినీతి చేసినా పర్లేదు కానీ. జగన్ గారిని తిట్టడమే కూటమి ఎమ్మెల్యేల లక్ష్యం.

➤ రాధాకృష్ణ తన 'చెత్తపలుకు'లో అత్యంత దిగజారి వైయస్సార్సీపీ నేతలపై విషం చిమ్మారు.

**నువ్వా మా కుటుంబాల గురించి మాట్లాడేది?**

**ఆంధ్రజ్యోతి పత్రిక కాదు.. అది దళారుల కరపత్రం**

**రాధాకృష్ణా, నిన్ను నడిరోడ్డుపై నిలబెట్టడం ఖాయం**

**మా కుటుంబ సభ్యులపై విషం చిమ్మితే సహించం**



.మావిగన్ చర్చను అడ్డుకోవడానికి క్షుద్ర విద్యలన్నీ ప్రదర్శిస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగటివ్

వైయస్. జగన్ 'మావిగన్'పై ప్రజల్లో విస్తృత చర్చను చూసి కూటమి నేతల్లో వణుకు మొదలైంది.ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎల్లో మీడియా జడలు విప్పి రాక్షస విన్యాసాలు చేస్తోంది ట్రోలింగ్ చేయిస్తున్నారు .వైయస్. జగన్ ని దూషిస్తేనే ఎమ్మెల్యేలకు ర్యాంకింగ్ పెరుగుతుందని చంద్రబాబు టార్గెట్ పెట్టారు.అవినీతి చేసినా పర్లేదు కానీ.. మిగతా 2లో

## గత పాలకుల వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి



❖ పిడుగురాళ్ల మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి సేవలు ఈ ఏడాది ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు.

❖ ఈ మెడికల్ కాలేజీ, బోధన ఆసుపత్రి నిర్మాణం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

❖ సోమవారం పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. మిగతా 2లో

## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి

అమెరికా నుంచి అందిన సైనిక, ఆయుధ సరఫరాను ఆ యుద్ధం కారణంగా తగ్గించి, వాటిని ఇజ్రాయెల్ కు మళ్లిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే అగ్రరాజ్యం నుంచి తమకు వస్తున్న మద్దతు భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉందన్నారు.రష్యా ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడానికి ఇన్నాళ్లు తాము అమెరికా సరఫరా చేసే పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించామని జెలెన్‌స్కీ చెప్పారు. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. తమ ఆయుధ నిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని జెలెన్‌స్కీ వాపోయారు. కొద్దికాలంగా అమెరికా మద్దతు తగ్గుతుండటంతో స్వదేశీ డ్రోన్ల తయారీని పెంచామని చెప్పారు. కాగా డ్రోన్‌లు, క్షిపణుల ఉత్పత్తికి అంతరాయం కలిగించడానికి రష్యా తమ ఇంధన నిల్వలను టార్గెట్ చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు.పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడటంతో మిత్ర దేశాల నుంచి కూడా ఎలాంటి సాయం అందట్లేదని జెలెన్‌స్కీ అన్నారు. మరోవైపు యుద్ధం ముగింపునకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న చర్చల్లోనూ పురోగతి కనిపించట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అదే అదునుగా తీసుకొని రష్యా తమపై దాడులను మరింత తీవ్రం చేస్తోందని అన్నారు. పశ్చిమాసియా యుద్ధంవల్ల రష్యా ఆర్థిక ప్రయోజనాలు పొందుతోందని జెలెన్‌స్కీ ఆరోపించారు. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేయడంతో ప్రపంచ దేశాలు మళ్లీ రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్నాయని అన్నారు.దాంతో ఆర్థికంగా లబ్ధి పొందుతున్న మాస్కో తమ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్నదని జెలెన్‌స్కీ అన్నారు. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్‌లను ఎదుర్కోవడానికి తమ సైనిక నిపుణులు గల్ఫ్ దేశాలకు సాయం చేస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. తద్వారా ఆయా దేశాలు తమవద్ద ఉన్న యాంటీ-బాలిస్టిక్ క్షిపణులను తమకు సరఫరా చేసే అవకాశం ఉందని అన్నారు.

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి

ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన మిలిటరీ అగ్రనేతలు చాలా మంది మరణించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో ప్రకటన చేశారు."టెహ్రాన్‌పై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని బలహీనంగా, తెలివితక్కువగా నడిపించిన చాలా మంది ఆ దేశ సైనిక లీడర్లు చాలా మంది హతమయ్యారు" అని ట్రంప్ ప్రకటించారు. దీనికి సంబంధించి కొన్ని వీడియోల్ని కూడా ట్రంప్ విడుదల చేశారు. అయితే, మరణించిన మిలిటరీ లీడర్ల వివరాల్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే, ట్రంప్ ప్రకటనపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పందనా లేదు. మరోవైపు ట్రంప్.. హార్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు హెచ్చరిక జారీ చేశారు. 48 గంటల్లోగా జలసంధిని తెరవాలని అల్టిమేటమ్ ఇచ్చారు. లేకుంటే ఇరాన్‌పై విరుచుకుపడుతామని ట్రంప్ అన్నారు. ఈ వార్నింగ్ అనంతరం ఇరాన్‌పై అమెరికా దాడులకు దిగింది. మరోవైపు తమ పైలట్‌ను కాపాడుకునేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఇరాన్‌లో చిక్కుకున్న పైలట్‌ను అమెరికా రక్షించుకుంది. ఇంకోవైపు ఇరాన్ కూడా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా కువైట్‌పై దాడి చేసింది. కువైట్‌లోని షువైఖ్ ఆయిల్ సెక్టార్ కాంప్లక్స్‌పై ఇరాన్ డ్రోన్లో విరుచుకుపడింది.

## రాష్ట్రానికి అదనంగా చేరిన 1.90 లక్షల డోసుల హె చ్ పీ వీ టీకా

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ వ్యాక్సిన్ ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగిసినందున వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది.గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసుకుని 15 ఏళ్లు దాటని బాలికలు రాష్ట్ర వ్యాప్తంగా 3.45 లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19%) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా-6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్-6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు చొప్పున వ్యాక్సిన్ పంపిణీ జరిగింది తక్కువగా పోలవరం జిల్లా-669, అల్లూరి సీతారామరాజు-1,063, శ్రీ సత్యసాయి-2,769, అనకాపల్లి జిల్లాలో 2,959 మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికీ వాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతోంది. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్య కేంద్రా(1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు.కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖ క్యాన్సర్ను నివారించడంలో హెచ్పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తోంది ఈ హెచ్పీవీ టీకా సురక్షితమైనది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలిపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు..కేంద్రశీనుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వాక్సిన్ లో 500 డోసులను యానాశీకు అధికారులు పంపించారు.

## అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తాం

అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని ఆరోపించారు. తమ పార్టీ బబ్బర్ షేర్‌లు ఆయనను జైలుకు పంపుతారనే విషయం సీఎంకు తెలుసునని పేర్కొన్నారు. అస్సాంలోని బిశ్వనాథ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, తమ పార్టీ అస్సాంలోని ఆరు కమ్యూనిటీలకు ఎస్సీ/ఎస్టీ హోదా కల్పిస్తుందని హామీ ఇచ్చారు.మేము చాలా స్పష్టంగా చెబుతున్నారు. అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. టీ కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. ఆరు ప్రధాన నిర్ణయాలు అమలు చేస్తాం. ప్రతి మహిళకు ఎలాంటి షరతులు లేకుండా వారి అకౌంట్లలోకి నెలవారీ ఆర్థిక సాయం జమచేస్తాం. వ్యాపారం చేసుకోవాలనుకుంటే రూ.50,000 ఇస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జుబీన్ గార్గ్ కేసులో నిందితులపై చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ చెప్పారు.ఢిల్లీ కంట్రోల్‌లోనే అస్సాం పాలన సాగుతోందని రాహుల్ విమర్శించారు. నరేంద్ర మోదీని ట్రంప్ నియంత్రిస్తుంటే, మోదీ, అమిత్‌షా కలిసి అసోం సీఎంను నియంత్రిస్తున్నారని, ఢిల్లీ నుంచే పాలన సాగిస్తున్నారని అన్నారు. హిమంత బిశ్వ శర్మ పెద్ద తప్పు చేశారని, ఆయన కుటుంబ సభ్యులను కూడా అవినీతిలో దింపారని అన్నారు. దీనిపై తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. అస్సాం ప్రజల ఐక్యతకు జుబీన్ గార్గ్ జీవితాంతం పాటుపడ్డారని, ఎవరితోనే ఆయన అనుచితంగా ప్రవర్తించలేదని చెప్పారు. హిమంత క్షమాపణలు చెప్పినప్పటికీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనను విడిచిపెట్టేది లేదని అన్నారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.ప్రధాని నరేంద్ర మోడీని యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ కంట్రోల్ చేసినట్టే అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మను మోడీ, అమిత్ షా కంట్రోల్ చేస్తున్నారని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు.అదానీ కంపెనీ పేరును మోదానీ అని పెట్టాలని సెటైర్ వేశారు. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ క్షమాపణలు కోరినా ఆయన్ను వదిలిపెట్టబోయేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అస్సాంలోని బిశ్వనాథ్ చరియాలీలో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. హిమంత దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి అని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆయన్ను వదిలిపెట్టబోమని... తమ పార్టీ... చర్యలు తీసుకుంటామన్నారు.మోదీ, అమిత్ షా ఆదేశాలతో హిమంత అసోంలో 'ల్యాండ్ జిహాద్' సృష్టించారని రాహుల్ ఆరోపించారు. ప్రజల నుంచి భూములను లాక్కుని బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. దాదాపు 98,400 బిఘాల భూమిని మూడు కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేశారని విమర్శించారు.

## గత పాలకుల వల్లే రాష్ట్రానికి ఈ పరిస్థితి

పిడుగురాళ్ల మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి సేవలు ఈ ఏడాది ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వెల్లడించారు. ఈ మెడికల్ కాలేజ్, బోధన ఆసుపత్రి నిర్మాణం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. సోమవారం పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీతోపాటు ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయి పదమూడేళ్లు అయినా.. రాజధాని లేదని దేశమంతా నవ్వుతున్నారని అన్నారు. గత పాలకుల వల్లే మన రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గత ఐదేళ్ల కాలంలో మూడు ప్రాంతాల పేర్లు చెప్పారని.. ప్రస్తుతం మూడు ఊర్ల పేర్లు చెబుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌తోపాటు ఆ పార్టీ నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఇప్పటికి కూడా రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఈ సందర్భంగా ఎండగట్టారు. మార్కాపురం మెడికల్ కాలేజీ కోల్డ్ స్టోరేజ్‌లా ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు

## ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ

బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు.మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

## భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి.. ప్రతి నీటిబొట్టు బంగారుకణం

రాయలసీమలో ఇప్పటికే 20 వేల చెరువులను నింపామని, అనంతపురంలో భూగర్భ జల మట్టాన్ని 11.25 మీటర్లకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు.రాయలసీమ రైతాంగానికి మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీతో అందిస్తున్నామని సీఎం తెలిపారు. "మైక్రో ఇరిగేషన్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రాయలసీమలో 63 శాతం పంటలకు ఈ విధానాన్ని వర్తింపజేశాం. దీనివల్ల ఈ ప్రాంతం హార్టికల్చర్ హబ్‌గా మారింది. రాబోయే ఆరేళ్లలో హార్టికల్చర్ అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తాం" అని ఆయన ప్రకటించారు.రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. గత 21 నెలల్లో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2027 పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, గంగ నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలన్నది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుందని, అది అమరావతి మాత్రమేనని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోని 50 రాజకీయ పార్టీలలో 49 పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని, కేవలం ఒక్క పార్టీ (వైఎస్సార్సీపీ) మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేస్తూ పిచ్చిమాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. అమరావతి, విశాఖ, తిరుపతి నగరాలను మెగా సిటీలుగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

పాలనలో పారదర్శకత - సుపరిపాలన

భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.."జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలోనూ, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలోనూ, దేశ సేవ అనే స్ఫూర్తిని చాటడంలోనూ నిరంతరం కృషి చేస్తోంది.తాము ప్రజలకు సేవకులం మాత్రమే తప్ప పెత్తందార్లం కాదని సీఎం అన్నారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతను పెంచామని, గత ప్రభుత్వ హయాంలో అపవిత్రమైన వ్యవస్థను ప్రక్షాళన చేశామని తెలిపారు. ఆర్టీజీఎస్ , 'మనమిత్ర' వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అవినీతి లేని సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ఆయన ఆకాంక్షించారు.సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణగా ఎన్డీయే ప్రభుత్వం నిలుస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు కొనియాడారు. భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు."జాతీయవాదమే పునాదిగా, దేశ సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ.. మన సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలోనూ, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలోనూ, దేశ సేవ అనే స్ఫూర్తిని చాటడంలోనూ నిరంతరం కృషి చేస్తోంది.పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వరకు, ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. బీజేపీ నిర్ణయాత్మక పాలన, పురోగతి పట్ల స్పష్టమైన నిబద్ధతతో దేశాన్ని బలోపేతం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ చీణూా ప్రభుత్వం సరికొత్త ఉత్సాహంతో, వేగంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య స్ఫూర్తికి ఒక అద్భుతమైన నిదర్శనంగా నిలుస్తోంది. పార్టీ అధ్యక్షుడు నితిన్ నవీన్ నాయకత్వంలో.. దేశ సేవలో అంకితభావంతో పనిచేస్తూ, వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారత్) లక్ష్యం దిశగా మన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ ఇలాగే విజయపథంలో సాగాలని ఆకాంక్షిస్తున్నాను." అని ఆ పోస్టులో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయవాదం, సమగ్ర అభివృద్ధి పట్ల బీజేపీకి ఉన్న నిబద్ధతను ఆయన కొనియాడారు.బీజేపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులందరికీ చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతిని, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో, సేవారంగంలో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక నేతల నుంచి అందరి కృషిని గుర్తుచేసుకున్నారు.ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్ణయాత్మక పాలన, స్పష్టమైన అభివృద్ధి లక్ష్యంతో దేశాన్ని బీజేపీ మరింత బలోపేతం చేసిందని కొనియాడారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ సారథ్యంలో పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కొత్త ఉత్సాహంతో, వేగంతో ప్రజలకు సేవలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశసేవలో అంకితభావంతో పనిచేస్తూ, 'వికసిత్ భారత్' వైపు సాగుతున్న మన ప్రయాణాన్ని బీజేపీ మరింత బలోపేతం చేయాలని ఆశిస్తున్నట్లు చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ఆలయ అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారువేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పనులు ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక బాసర ఆలయానికి మంచి రోజులు వచ్చాయని వేద పండితులు ఈ సందర్భంగా సీఎం ఆశీర్వదించారు. బాసర అమ్మవారు సీఎం రేవంత్ రెడ్డిని తన కుమారుడు రూపంలో ఆశీర్వదించిందని పేద పండితులు అభిప్రాయపడ్డారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు జీ నగేష్ , శాసనసభ్యులు రామారావు పటేల్ మహేశ్వర్ రెడ్డి, బుజ్జి పటేల్ కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్రీహరి రావు ఇంద్రకరణ్ రెడ్డి నారాయణ రావు పటేల్, గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాసర పర్యటన మొదలైంది. ముందుగా బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం రేవంత్ రెడ్డి దంపతులు తమ మనవడు రియాన్ష్ అలియాస్ రుద్ర దేవ్‌కు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్ ముఖ్యమంత్రి మనుమడికి పలక బలపం తో అక్షరాభ్యాసం చేయించారు. వేద పండితులు దీవెనలు అందించారు. కుమార్తె నైమిశా రెడ్డి దంపతులు సహా మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జు పటేల్ తదితరులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మావిగన్ ప్రతిపాదనతో చంద్రబాబు అవినీతి కోటలు బద్దలవుతున్నాయి.

జగన్ గారిని తిట్టడమే కూటమి ఎమ్మెల్యేల లక్ష్యం.రాధాకృష్ణ తన 'చెత్తపలుకు'లో అత్యంత దిగజారి వైయస్సార్సీపీ నేతలపై విషం చిమ్మారు.మనుషులైతే ఎవరూ మాట్లాడలేని చండాలమైన భాషను రాధాకృష్ణ వాడుతున్నారు.రాధాకృష్ణ నీచమైన రాతలు చూస్తే ఆయన కూతురు కూడా మోహాన ఉమ్మేయడం ఖాయం.రాధాకృష్ణ జీవితమంతా అవినీతి మయం.. ఆయనలో ఎక్కడా నీతి అనేది కనిపించదు.సొంత జీవితంలో అనైతిక సంబంధాలు పెట్టుకున్న రాధాకృష్ణ.. మా ఇంటి మహిళల గురించి మాట్లాడతారా?పీఏతో అక్రమ సంబంధం పెట్టుకున్న నీచ వ్యక్తిత్వం రాధాకృష్ణది .మహిళలను అడ్డుపెట్టుకుని ఎన్టీఆర్ నుంచి పార్టీని, గుర్తును లాక్కున్న ఉదంతంలో బ్రోకర్ రాధాకృష్ణ.చంద్రబాబుకు బ్రోకరిజం చేసిన రాధాకృష్ణకు మహిళల గురించి మాట్లాడే అర్హత లేదు. కుటుంబ సభ్యుల గురించి నీచంగా మాట్లాడిన రాధాకృష్ణను కోసి ఊరగాయ పెట్టాలి.రాజకీయ విమర్శల పేరుతో మహిళలను అవమానించడం అత్యంత నీచమైన ప్రవర్తన.జర్నలిజం ముసుగులో రాధాకృష్ణ వంద శాతం బ్రోకరిజం నడిపిస్తున్నాడు.చంద్రబాబు ఆదేశాలతోనే సిగ్గు శరం లేకుండా దళారి పనులు చేస్తున్నాడు. వైయస్సార్సీపీని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకే వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు.మళ్లీ వైయస్సార్సీపీ అధికారంలోకి రావడం, వైయస్. జగన్ సీఎం అవ్వడం ఖాయం.వైయస్. జగన్ ని ఎదుర్కోవడం మీ వల్ల కాదన్న భయంతోనే ఈ నీచ రాతలు రాస్తున్నారు. దేశంలో ఎవరికి చూపించినా నీ పత్రికను 'దళారుల కరపత్రం' అని పిలుస్తారు.మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచిన రాధాకృష్ణను ప్రజలు నడిరోడ్డుపై నిలబెట్టడం ఖాయం.నీ జన్మకు నీతి, జాతి లేదని రాధాకృష్ణా... నువ్వు రాసే కాకి కథలు మా పిక్క మీద వెంట్రుక కూడా పెరకలేవు.ఆంధ్రజ్యోతి పత్రికను బహిష్కరించాలని ఇప్పటికే తటస్థులు నిర్ణయించుకున్నారు.రాబోయే రోజుల్లో మహిళలే రాధాకృష్ణకు, ఎల్లో మీడియాకు తగిన బుద్ధి చెబుతారు.అభివృద్ధి పైన, ప్రజా సమస్యల పైన మాట్లాడే దమ్ము కూటమి నేతలకు లేదు.నీచమైన రాతలతో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే కాలమే సమాధానం చెబుతుంది.జగన్‌గారు ప్లాన్--బీ గా ప్రతిపాదించిన 'మావిగన్' (మచిలీపట్నం--విజయవాడ--గుంటూరు) కారిడార్‌తో కూటమి నేతల అవినీతి కోటలు బద్దలవుతుంటే, ఆ భయంతోనే ఎల్లో మీడియా జుగుప్సాకరమైన వ్యక్తిత్వ హననానికి దిగుతోందని వైయస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఎన్ని చేసినా, జగన్‌గారిని రాజకీయంగా ఎదుర్కోలేకపోతున్నారని, దీంతో నిత్యం జాకీలతో చంద్రబాబును ఎత్తే ఏబీఎన్ రాధాకృష్ణ ఓర్చుకోలేకపోతున్నారని, అందుకే తమ పార్టీ నాయకులు, మహిళలపై నిర్లజ్జగా రాతలు రాస్తున్నారని ఆయన ఆక్షేపించారు. ఇది రాధాకృష్ణ దిగజారుడుతనానికి పరాకాష్ఠ అని ధ్వజమెత్తారు. 'చెత్తపలుకు' పేరుతో మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించేది లేదని, ఇలాంటి దిగజారిన బ్రోకరిజం చేస్తున్న రాధా కృష్ణను సమాజం నడిరోడ్డుపై నిలబెట్టి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. తన సొంత జీవితంలో అనైతిక చరిత్ర కలిగిన రాధాకృష్ణకు పవిత్రమైన కుటుంబ వ్యవస్థల గురించి మాట్లాడే అర్హత లేదని, మరొక్కసారి తమ మహిళల జోలికొస్తే తాట తీస్తామని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిప్పులు చెరిగారు.రాష్ట్ర రాజధానిపై ప్లాన్--బీ గా జగన్‌గారు ప్రతిపాదించిన మావిగన్‌పై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చ జరుగుతోంది, ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు తన ఎల్లో ముఠాను రాక్షసుల్లా రంగంలోకి దించారు. ప్రజల దృష్టి మళ్లించడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియాలో నెగిటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారు. జగన్‌గారిని ఎంత ఎక్కువగా దూషిస్తే ఎమ్మెల్యేలకు అంత ఎక్కువ ర్యాంకింగ్ ఇస్తామని చంద్రబాబు టార్గెట్ పెట్టారు. అందుకే కూటమి నేతలు అన్నీ వదిలి, కేవలం జగన్‌గారిపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు.ఏబీఎన్ రాధాకృష్ణ కొత్తపలుకు లో అత్యంత దిగజారి వైయస్సార్సీపీ నేతలు, నాయకుల కుటుంబ సభ్యులు, వారి భార్యల గురించి మాట్లాడటం ఆయన నీచ బుద్ధికి నిదర్శనం.నీ జీవితంలో ఎంత వెతికినా నీతి, నిజాయితీ కనిపించవు. రాధా కృష్ణా, నీవు పెళ్లి చేసుకోకుండానే మరో మహిళతో ఉంటు న్నావని, నీ దగ్గర పీఏగా పని చేసిన మహిళతో అక్రమంగా బిడ్డను కన్నావని ప్రచారం జరుగుతోంది. ఇంత నీచమైన చరిత్ర ఉన్న నువ్వు మా ఇంటి మహిళల గురించి మాట్లాడతావా? నీ మీద వచ్చిన విమర్శల కు ఏ రోజైనా సమాధానం చెప్పే ధైర్యం ఉందా? మహిళ లను అడ్డు పెట్టుకుని ఎన్టీఆర్ నుంచి పార్టీని, గుర్తును, డబ్బును లాక్కోవడంలో చంద్రబాబుకు బ్రోకర్‌గా వ్యవహరించిన నువ్వా మా గురించి కామెంట్ చేసేది.

## పేలుడులో గాయపడ్డ కానిస్టేబుళ్లకు అండగా ఉంటాం

పోలీసులకు ధైర్యం చెప్పారు . పోలీసుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గత మంగళవారం చల్లపల్లి పోలీసులు దీపావళి సమయంలో సీజ్ చేసిన టపాసులను సీజ్ చేశారు. వీటిని పంచనామాకు సిద్ధం చేస్తుండగా కిందపడి పేలిపోయాయిఈ పేలుడులో ఎస్సై దుర్గావీరాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ తేజ, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన నలుగుర్ని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు. ఈపేలుడు దెబ్బకు పోలీస్ స్టేషన్‌లోని ఫర్నీచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు ధ్వంసమయ్యాయి.కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన పోలీసులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. మంగళగిరిలోని ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని ఆమె పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయాలైన పోలీసులకు ధైర్యం చెప్పిన మంత్రి, వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా క్రాకర్స్ విక్రయిస్తున్న దుకాణాల నుంచి సీజ్ చేసిన పేలుడు పదార్థాలను కోర్టుకు తరలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పేలుడు సంభవించిందని చెప్పారు. ఈ ఘటనలో ఎస్సై, కోర్ట్ కానిస్టేబుల్ మరియు ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడినట్లు వివరించారు. అబ్దుల్లా అనే కానిస్టేబుల్‌కు 50-60 శాతం గాయాలున్నాయని, మిగతా వారికి ప్రాణాపాయం లేదని మంత్రి తెలిపారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. గాయపడిన పోలీసులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి, వారి కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. అత్యుత్తమ వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ హాస్పిటల్ వైద్య బృందానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుమాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో నిర్వహించిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని వివరించారు. కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనమన్నారు.

## శత్రు దేశాలు కూడా మన దేశంపై దాడి చేసేందుకు భయపడుతున్నాయి: మాధవ్

కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశం మొదట, పార్టీ తర్వాత, స్వయం చివర అనే లక్ష్యంతో బీజేపీ నేతలు పనిచేస్తున్నారని ప్రశంసించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రత్యామ్నాయ రాజకీయాలకు బీజేపీ నాంది పలికిందన్నారు. అనేక రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, ముమ్మందు మరిన్ని రాష్ట్రాల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధికి బీజేపీ పాలన చాలా కీలకమని మాధవ్ పేర్కొన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉన్నందు వల్లే కుల, మత ఘర్షణలు లేవన్నారు.ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు, భవ్య రామమందిర నిర్మాణం సాకారమయ్యాయని గుర్తుచేశారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతూ.. ప్రపంచ వేదికపై శక్తిశాలి భారత్ గా సత్తా చాటుతున్నామని ఇదంతా మోదీ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ గా దేశాన్ని తీర్చిదిద్ది.. విశ్వ గురువు స్థానంలో భారత్ ను నిలపడమే అందరి లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వాములమై.. ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తూనే.. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని మాధవ్ పిలుపునిచ్చారు.బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏపీలో అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామం, పట్టణంలో పార్టీ శ్రేణులు ఈ సంబరాలను ఘనంగా నిర్వహించాయి. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొని, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపిన పీవీఎన్ మాధవ్... బీజేపీ ప్రయాణాన్ని, సాధించిన విజయాలను గుర్తుచేసుకున్నారు. దేశంలో అవినీతి, అక్రమాలు, విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేసిందని ఆయన తెలిపారు. పొత్తులతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయి నుంచి, స్వయంగా సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని కొనియాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక శత్రు దేశాలు కూడా భారతదేశంపై దాడి చేసేందుకు భయపడుతున్నాయని పేర్కొన్నారు.గత పదేళ్లలో కుల, మత ఘర్షణలు లేని పాలనను బీజేపీ అందించిందని, 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో అందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని మాధవ్ వివరించారు.నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో 'మన ఊరు.. మన జెండా' పేరుతో బీజేపీ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.

## 'అందుకే వైఎస్ జగన్ మావిగన్ పేరు సూచించారు'

ఏం చేశారో చంద్రబాబు చెప్పాలి" అంటూ వెల్లంపల్లి డిమాండ్ చేశారు."వైఎస్సార్‌సీపీ హయాంలో విజయవాడలో అభివృద్ధి పరుగులు పెట్టింది. కేవలం రూ.20 వేల కోట్లతో అద్భుతమైన రాజధాని నిర్మించుకోవచ్చు. వెస్ట్ బైపాస్‌లో 10 శాతం పనులను ఎందుకు ఆపుతున్నారు. పోర్టు, రైల్వేస్టేషన్ కలిస్తే అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ప్రతి ఒక్కరూ మావిగన్ ప్రతిపాదనను స్వాగతిస్తున్నారు" అని వెల్లంపల్లి పేర్కొన్నారు."వైఎస్ జగన్ సూచించిన మావిగన్ ప్రతిపాదనను చంద్రబాబు ఎందుకు పట్టించుకోవడం లేదు. విజయవాడ అంటే చంద్రబాబుకు కక్ష. కూటమి అధికారంలోకి వచ్చాక విజయవాడలో ఒక్క అభివృద్ధి పనికూడా జరగలేదు. విజయవాడ అభివృద్ధిని చంద్రబాబు విస్మరించారు. అమరావతి బిల్లు పెట్టాక చంద్రబాబు మాట మార్చారు. అంతకుముందు 2028 కల్లా అమరావతి పూర్తవుతుందని చంద్రబాబు మొదట చెప్పారు. బిల్లు పెట్టాక అమరావతి ఎప్పుడు పూర్తవుతుందో తెలియదంటున్నారు.రూ.2 లక్షల కోట్లు అప్పులు తెచ్చి అమరావతిని గుదిబండగా మార్చారు. విజయవాడకు చంద్రబాబు ఏ ఒక్క మేలైనా చేశారా?. మచిలీపట్నం, గుంటూరులను కూడా పట్టించుకోవటం లేదు. ఎంతసేపూ అమరావతి పేరుతో సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తారా?. లక్షల కోట్లు అమరావతిలో ఖర్చు పెడితే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏంటి?. అందుకే జగన్ మావిగన్ పేరు సూచించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంత ప్రజాప్రతినిధులు మావిగన్ కు వ్యతిరేమా? అనుకూలమా?" అంటూ వెల్లంపల్లి ప్రశ్నించారు.వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. అమరావతి పేరుతో చంద్రబాబు చేస్తున్నది షో రాజకీయాలే. ఎప్పటికి పూర్తవుతుందో ఎవరికీ తెలియదు. అలాంటి అమరావతికి లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రజలే ప్రశ్నిస్తున్నారు. వైఎస్ జగన్ సూచించిన మావిగన్‌కు ప్రజల మద్దతు లభిస్తోంది. అమరావతి కోసం చంద్రబాబు విజయవాడను చంపేశారు. నగరంలో ఎలాంటి అభివృద్ధి చేయటం లేదు. బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ కట్టలేని చంద్రబాబు అమరావతి కట్టగలరా?. రిటైనింగ్ వాల్ కట్టలేని చంద్రబాబు అమరావతి కడతారా?." అంటూ ఆయన నిలదీశారు."విజయవాడలో అభివృద్ధి జగన్ మాత్రమే చేశారు. వెస్ట్ బైపాస్ నిర్మాణం కూడా కేవలం వైఎస్ జగనే చేశారు. విజయవాడలోని రైల్వేస్టేషన్, ఎయిర్ పోర్టును అభివృద్ధి చేయకుండా చంద్రబాబే అడ్డుకున్నారు. కమ్మ సామాజిక వర్గం వారికి జగన్ ఎంతో మేలు చేశారు. వైఎస్ జగన్ దగ్గరకు వచ్చి పనులు చేయించుకున్నారు. వసంత కృష్ణప్రసాద్ ఐదేళ్లు మా పార్టీలో ఉండి డబ్బు సంపాదించుకున్నారు. ఇప్పుడు టీడీపీలోకి వెళ్లి జగన్‌పై విమర్శలు చేయటం సిగ్గుచేటు. మావిగన్‌కు టీడీపీ నేతలు సైతం మద్దతు ఇస్తున్నారు. అమరావతి బిల్లు సందర్భంగా కేకులు కట్ చేయమని చంద్రబాబు పిలుపిస్తే టీడీపీ క్యాడరే పట్టించుకోలేదు. వైఎస్ జగన్ చేసిన మావిగన్ ప్రతిపాదనకు అందరి మద్దతూ లభించింది" అని దేవినేని అవినాష్ పేర్కొన్నారు.అమరావతికి రూ.2 లక్షల కోట్లు అవసరమా?. గ్రోత్ ఇంజన్ లాంటి మావిగన్‌పై ఎందుకు విమర్శలు చేస్తున్నారు?. రాష్ట్రం భరించలేని అప్పులు అవసరమా?. అమరావతిని ఎవరి కోసం నిర్మిస్తున్నారు?. గుంటూరు, విజయవాడలను చంద్రబాబు అన్యాయం చేశారు. మావిగన్ ప్రతిపాదనను జగన్ చెప్పగానే టీడీపీ నేతలు భయపడుతున్నారు. మచిలీపట్నం పోర్టు బేస్డుగా జరిగే మావిగన్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు?. తెలంగాణానే మచిలీపట్నం పోర్టుకు రోడ్లు వేసుకోబోతోంది. మరి చంద్రబాబు ఆ కోణంలో ఎందుకు ఆలోచించటం లేదు?అమరావతి పేరుతో భూములు తీసుకుని రైతులను ఎంతకాలం వేధిస్తారు?. మందడంలో రైతు రామారావు గుండె పగిలి చనిపోయాడు. దీన్ని కూడా ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తోంది.

## మంగరౌతు వెంకట రమణ కుటుంబాన్ని పరామర్శించిన కాకినాడ టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్



గోకవరం-నేటిసుబోదయ.:మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన మంగ రౌతు వెంకటరమణ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం మంగరౌతు వెంకటరమణ స్వగృహం నందు వారి కుటుంబ సభ్యులను కాకినాడ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట జగ్గంపేట మార్కెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్ ,సొసైటీ చైర్మన్ గాజింగం సత్యనారాయణ, మండల కన్వీనర్ పిల్లా అర్జున సారధి(చంటిబాబు)నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగరౌతు రామకృష్ణ, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి, మండిగ గంగాధర్,మంగరౌతు శ్రీను,మంగరౌతు వాసు, మంగరౌతు చందు, నలమహారాజు, మోటపర్తి ఆనంద్ ఉన్నారు.

## గోకవరంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పలు చోట్ల పార్టీ జెండాను ఆవిష్కరించిన కంబాల**



గోకవరం-నేటిసుబోదయ.:మండల కేంద్రమైనగోకవరంగ్రామంలోవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ, వైభవంగా నిర్వహించారు. గోకవరంతంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ వద్ద 70 అడుగుల పార్టీ జెండాను కంబాలశ్రీనివాసరావు చేతులు మీదుగా ఆవిష్కరించారు.అనంతరం గోకవరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగా గోకవరం నుంచి రాజమండ్రి వెళ్లే రహదారిలోని ఇర్లంకపల్లి జంక్షన్ సమీపంలో 70 అడుగుల పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం స్వీట్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, కరిబండి వెంకటేశ్వరరావు, రాయపాటి సత్యనారాయణ, ఆనం చెల్లరావు, దేశాల నరేష్, నాగ రమేష్, కంబాల త్రిమూర్తులు, మళ్ల అది శేషు, దొరబాబు, కందికట్ల మూర్తి, కేబుల్ రాజు, ఆదం మణికంఠ, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, మందపాటి సతీష్, పలకం శెట్టి శ్రీను, పాల్గొన్నారు.

## కోరుకొండ శ్రీ షిరిడి సాయి స్కూల్ చైర్మన్ సత్యం శ్రీనివాస్ కు విద్యా భూషణ్ పురస్కారం




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ షిరిడి సాయి విద్యా సంస్థల ఛైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ సత్యం శ్రీనివాస్ విద్యా భూషణ్ పురస్కారం అందుకున్నారు. గుంటూరు మదర్ థెరీసా భవన్ లో ఆదివారం రాత్రి గుంటూరు అనిరా చారిటబుల్ ట్రస్ట్, రాజమండ్రి ఎడ్యుకేషన్ స్పెషల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదర్శ గురువులకు ఉగాది పురస్కారోత్సవం సందర్భంగా ప్రముఖుల చేతులమీదుగా శ్రీనివాస్ విద్యా భూషణ్ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి స్కూల్, శీలధి గ్లోబల్ స్కూల్ డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్ , ఇంచార్జీస్, ఫ్యాకల్టీ అభినందనలు తెలిపారు. అవార్డు కు ప్రోత్సహించిన గుంటూరు అనిరా చారిటబుల్ ట్రస్ట్ కృష్ణారావు, ఎడ్యుకేషనల్ స్పెషల్ అధినేత రాజా రమేష్ లకు మేనేజ్మెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు స్థానిక జర్నలిస్టు సంఘాలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

## గన్నవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమీక్షలిశ్రీ

**-నేర నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశం**

**-పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే**

**-అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని పోలీసులకు సూచన**



విజయవాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గన్నవరం నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. సోమవారం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమాల నియంత్రణ కు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని, పోలీస్-ప్రజల మధ్య సమన్వయం పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ప్రజలు భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా జీవించేలా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, హనుమాన్ జంక్షన్ సిఐ రమేష్, గన్నవరం సిఐ శివ ప్రసాద్ , అన్ని స్టేషన్ల ఎస్ఐ లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-రూ.1.10కోట్లతో కట్టవాని చెరువు**

**- తాడిచర్ల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**



గుడ్లవల్లేరు, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గ్రామాల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గ్రామాల్లో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు మండలంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం విస్తృతంగా పర్యటించారు.ముందుగా గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో కట్టవాని చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో అందిస్తున్న చికిత్సల వివరాలను వెటర్నరీ వైద్యులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధి నిరోధక మందులను పాడి రైతులకు ఎమ్మెల్యే రాము ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం రూ.1.10 కోట్లతో నిర్మితమవుతున్న కట్టవాని చెరువు - తాడిచర్ల రోడ్డు నిర్మాణ పనులకు తాడిచర్ల గ్రామంలో ఎమ్మెల్యే రాము భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గత ప్రభుత్వ అస్థవ్యస్థ పాలనలో గ్రామాల అభివృద్ధికి దూరంగా సమస్యలకు నిలయంగా ఉండేవన్నారు. కొన్ని గ్రామాల్లో పరిస్థితులు మరి దుర్భరంగా ఉండేవని నాటి రోజులను గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలన్ని సస్యశ్యామలంగా మారుతున్నాయన్నారు. గ్రామాల్లో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.అనంతరం పశుబోట్ల వానిపాలెం, గాదెపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటించారు.ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శాయన పుష్పావతి,శ్రీ కొండల్లమ్మ దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ ఈడే మోహన్, మండల కూటమి నాయకులు పోలవరపు వెంకట్రావు, కొడాలి రామరాజు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ధనకోటి, రమేష్,రాజు,చిత్రం రామారావు, మల్లికార్జున రావు, డి సి పాలేటి ఆంజనేయులు,పేర్ని జగన్ పిచ్చేశ్వరావు,చిట్టి బొమ్మ వీర్రాజు, బొర్ర మధు, బొర్ర ప్రసాద్, షేక్ నాగూర్,సత్య సాయి,వల్లభనేని సుబ్బారావు,తూము పద్మజ, దివ్య చౌదరి,కట్టవాని చెరువు గ్రామ నాయకులు వెంకయ్య, కరీం, రాంబాబు, మోబిన్, శ్రీనివాసరావు, దావీదు,తాడిచర్ల గ్రామ నాయకులు జన్ను లక్ష్మీ రాణి, అంజిబాబు, జన్ను శివకుమార్, కొప్పుల దుర్గ, పళ్లెం ఆదిశేషు, వెంకటేశ్వరరావు, వేమన ఆదిశేషు, మోషే, బాలకృష్ణ, పలువురు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఫలించిన ఎంపీ బాలశౌరి కృషి

**-బుడమేరుపై వంతెన నిర్మాణానికి**

**రు.104.12 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు**





మచిలీపట్నం, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఎన్నో ఏళ్ళుగా అత్యధిక వర్షపాతం నమోదైన కూడా మునిగిపోయే బుడమేరు వంతెన స్థానంలో ఆధునిక హంగులతో నూతన వంతెన నిర్మించి ఈ ప్రాంత ప్రజలు పడుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కలిగించారు మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి గత కాలం లో సంభవించిన వరద ముంపు ప్రాంతాలను స్వయంగా ప్రయాణించి పరిశీలించిన ఎంపీ బాలశౌరి ఇక్కడిఆ ప్రజలు ఈ వంతెన పలుమార్లు మునిగిపోవడం, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడం వంటి సమస్యలను ప్రజలనుండి సంగ్రహించి దీని శాశ్వత పరిష్కారానికి కృషి చేసారు. దానిఫలితంగా భారత ప్రభుత్వ రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మచిలీపట్నం పార్లమెంట్ నియోజక వర్గంలోని కృష్ణా జిల్లాలోని నందివాడ మండలం పుట్టగుంట గ్రామం సమీపంలో నేషనల్ హై వే 216హెచ్ పై బుడమేరు డ్రెయిన్‌పై కొత్తగా 2 వరసలు మరియు పేవ్ద్ షోల్డర్స్ (2ఎల్ +పీఎస్ ) కలిగిన ప్రధాన వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రు.104.12 కోట్ల నిధులు మంజూరు చేసింది.

## రాజానగరంలో వైసీపీకి భారీ షాక్

**- జనసేన పార్టీలోకి క్యూ కడుతున్న వైసీపీ శ్రేణులు...**

**- రాజానగరం నియోజకవర్గంలో వైసీపీకి కోలుకోలేని గట్టి ఎదురుదెబ్బ .**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామానికి చెందిన 100 మంది వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో జనసేన గూటికి చేరారు.ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, పాలనా దక్షతకు



ఆకర్షితులై.. రాజానగరం నియోజవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో వీరంతా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సోమవారం ఎమ్మెల్యే జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని కి పెడన నియోజకవర్గం యాదవ యువత వితరణ



పెడన, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :ఆర్థిక ఇబ్బందులతో చదువుకుంటున్న విద్యార్థిని ని పెడన నియోజకవర్గం యాదవ యువత ఆదుకుంది. చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన డొక్కు లక్ష్మీ ప్రియాంక బి.టెక్ సి ఎస్ ఇ మొదటి సంవత్సరం మంగళగిరి వివిఐటీ యూనివర్సిటీ లో చదువుతుంది. గత సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందింది. ఆమె తండ్రి ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయాడు. ప్రస్తుతం తల్లి సంరక్షణలోనే ఉంటుంది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో వున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గం యాదవ యువత స్పందించి కొలుసు చందు యాదవ్ ఆధ్వర్యంలో 75 వేల రూపాయలు కలెక్ట్ చేసింది. విద్యార్థి ఇంటికి సంఘం నాయకులు సోమవారం వెళ్లి అసొమ్ము ను విద్యార్థి కి అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మీడియా అసోసియేషన్ కృష్ణాజిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టి కృష్ణ ప్రసాద్ కొలుసు చందు బోయిన నాగరాజు గంగు మోలు శివన్నారాయణ కోరసిక బాలు కొలుసు నిహార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**



చల్లపల్లి, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :భూగర్భ జలాలు పెంచి నీటి భద్రత కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో బస్ షెల్టర్ వద్ద ఉన్న పంచాయతీ చెరువు వద్ద "నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ చెరువు అభివృద్ధి పనులను పూజలు చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వయంగా పలుగుతో మట్టిని తవ్వి చెరువు పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో ఈ నెల 15వ తేదీలోపు పనులను గుర్తించి, 20వ తేదీలోపు అనుమతి పొందాలన్నారు. మంజూరైన పనులన్నీ జులై 9వ తేదీలోపు ఎనభై రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పంచాయతీ చెరువుల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ అభివృద్ధి, చెరువు కట్టలు బలోపేతం చేయటంతో పాటు గ్రామాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంచేందుకు చేపట్టాలసిన పనులను గుర్తించి పూర్తి చేయటం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయాలని, తద్వారా భూగర్భ జలాలు పెంచటం సామాజిక బాధ్యతగా అధికారులు గుర్తించి ప్రభుత్వ సమున్నత ప్రణాళికను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఎంపీడీఓ ఏ.ఏ.ఆనందకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ బాలాజీ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల డీఈఈలు బీబీఎస్ గణపతి, జే.బాబూ నాయక్, ఏఓ కే.మురళీకృష్ణ, ఏఈలు రామ్ కుమార్, భోగాది జగత్, ఉపాధి పథకం ఏపీఓ ఎస్.రాజ్ కుమార్, నీటి సంఘాల అధ్యక్షులు తొట్టెంపూడి రాధాకృష్ణయ్య, గొరిపర్తి సుబ్బారావు, నూకల నరేష్, ఆర్ఐ కృష్ణమోహన్, పంచాయతీ కార్యదర్శి గరికపూడి శైలజ, వీఆర్ఓ ప్రతిమ, కూటమి నాయకులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులుకు గాదెలపాలెం వాస్తవులు ఆర్ధిక సహాయం



గోకవరం-నేటిసుబోదయ.:మండలం లోని రంప యర్రం పాలెం గ్రామంలో కుంజాల రఘు పతి,కుటేటి దుర్గారావు చెందిన రెండు తాటికిల్లు అగ్నికి ఆహుతి అయిన సంగతి తెలిసిందే అందులో భాగంగా బాధితులు యొక్క వస్తువులు దుస్తులు వెండి మిగతా అన్ని వస్తువులు దగ్ధంయ్యాయి. వారు కట్టు బట్టలతో ఉన్నారు. ఈ విషయం తెలుసుకుని గాదెలపాలెం గ్రామనికి చెందిన కొంత మంది బాధిత కుటుంబానికి బట్టలు ,200కేజీల బియ్యం, 4వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## పల్లకడియం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ఒక 1లక్ష రూపాయలు విరాళం అందజేసిన ఎమ్మెల్యే 'బత్తుల బలరామకృష్ణ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.):తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం పల్లకడియం గ్రామం శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటి వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఆలయంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆలయానికి 1,00,000 రూ. విరాళం ఆలయ కమిటి సభ్యులకు బలరామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పి.ఎమ్.డి.ఎస్ కిట్స్ (నవధాన్య విత్తనాలు)




గోకవరం–నేటిసుబోదయ.:గోకవరంమండలం వెదురుపాక క్లస్టర్ పెంటపల్లి గ్రామ పరిధిలో శ్రీ లక్ష్మి నరసింహ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం గండి శ్రీను ఆధ్వర్యంలో యూనిట్ గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రానున్న ఖరీఫ్ సాగుకు నవధాన్యాలు కిట్లు తయారీ చేపట్టారు.అందుబాటులో ఉంచారు. అంతేకాకుండా గోకవరం మండలం ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉంటూ సేంద్రియ వ్యవసాయానికి సలహాలు సూచనలతో పనిచేస్తూ మండలంలో 7 క్లస్టర్లలో 14 గ్రామపంచాయతీలలోనవధాన్యాలు కిట్లు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నవధాన్యాలు తయారీ ఏర్పాట్లను సందర్శించిన ఏడి శ్రీనివాసరావు మాట్లాడుతూ యూరియా డి ఏ పి పొటాష్ ఎరువులలో పోషకాలు శాతం తక్కువ ఉంటుందని అదే పిఎండిఎస్ విత్తనాలు వేయడం వలన భూమికి అన్ని రకాల ముఖ్య స్థూల సూక్ష్మ పోషకాలాన్ని సమపాళ్లలో అందుతాయనితెలిపారు. తర్వాత వేసుకునే పంటకు ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గుతుందని అలాగే



కలుపు నివారణ పశుగ్రాసంగా ఉపయోగపడుతుందని అందరూ కూడా ఈ పిఎండిఎస్ విత్తనాలు వేసుకోవాలన్నారు.ముఖ్యంగా చిన్న సన్న కారు రైతులు , కౌలు రైతులు తప్పనిసరిగా తమ పొలాలలో నవధాన్యాలు విత్తనాలు వేసుకోవాలని ప్రతి రైతు కూడా నవధాన్యాలు కిట్లు వేసుకునే విధంగా ఆర్ఎస్కే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎన్ఎఫ్ఏ కృపావతి, ఎమ్టి యల్ బసవన్నగౌడ్, ఎఫ్ ఎమ్ ఎమ్టి ఎల్. దేవి, వి ఏ ఏ లు, ఐసిఆర్పి లు, రైతులు పాల్గొన్నారు.

## కోరుకొండ-రాజమండ్రి ప్రధాన రహదారిలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– 70 అడుగుల పార్టీ జెండాను ఎగరవేసిన 'కంబాల'**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ రాజమండ్రి ప్రధాన రహదారిలోని జంబూపట్నం గ్రామం వెళ్లే జంక్షన్ వద్ద, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి పక్కన 70 అడుగుల నూతన పార్టీ జెండాను కంబాల శ్రీనివాసరావు ఎగరవేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 06 అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ, ఈ రోజు విస్తృతంగా విస్తరించిందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలోనే అత్యధిక సభ్యత్వాలు నమోదైన పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందన్నారు. మన భారతదేశం ఈ రోజు సురక్షితంగా ప్రతిష్టంగా ఉందంటే మన ప్రధాని నరేంద్ర మోడీయే కారణం అన్నారు. రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ విజయానికి




అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపాలిటీ లో ఉన్న ప్రతి నిరుపేదకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం



నేటి శుభోదయ,చిత్తూరు జిల్లా,నగిరి : మున్సిపాలిటీ లో పనిచేయు శానిటేషన్ కార్మికులకు స్లీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలి ఇల్లులు నిర్మించుకొని కాపురం ఉంటున్న ఇండ్లకు ఇంటి పట్టాలి ఇవ్వాలి.. సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య డిమాండ్ ఈరోజు నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర సిపిఐ పార్టీ నాయకులు మురళి భాష అధ్యక్షతన నగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు ఇంటి స్థలాలు అర్హులైన వారికి స్థలాలు కేటాయించాలి. నగరి మున్సిపాలిటీలో పనిచేయు మున్సిపల్ కార్మికులకు స్వీపర్స కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు, మరియు నగిరి లో అనేక వార్డులలో ఇల్లు నిర్మించుకున్న నివాసం ఉంటున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి నిరుపేదకు ఇంటి స్థలాలు వచ్చేవరకు సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తాదని అన్నారు నగిరి పట్టణంలో మూడో వార్డులో ఉన్నటువంటి కసిం మెట్టలో ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటున్న వారికి ఇళ్లకు రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు ఏడో వార్డులో ఉన్న ఇందిరమ్మ లే అవుట్ లో కూడా ఇల్లులు కట్టుకొని నివాసం ఉంటున్న వారి అందరికీ రెగ్యులరైజేషన్ చేయాలని పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆర్టీవో గారు మాట్లాడుతూ ఇల్లులు నిర్మించుకొని కాపురం ఉంటున్న వారికి రెగ్యులరైజేషన్ పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తామని అదేవిధంగా అర్హులైన ప్రతివారికి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడతామని వ్యక్తిగత చార్జీలపై ఆర్జీలపై సర్వే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పార్టీ పట్టణ నాయకులు సుబ్రహ్మణ్యం మురళి భాష రాజేంద్ర సతీష్ ప్రజాసంఘాల నాయకులు వేలు శ్రీనివాసులు నగోమి సెల్వి హేమలత నిర్మల భారతి పునీత మహేంద్ర పాల్గొన్న ఏడవ మూడవ వార్డు ప్రజలు

# తీపి గుళికలతో.. ఆరోగ్య విప్లవం

**– నిశ్శబ్ద హంతకులకు హోమియో పరిష్కారం**

**– అత్తిలిలో ఏఎస్ఆర్‌హెచ్ఎంసి భారీ వైద్య శిబిరం**

అత్తిలి, ఏప్రియల్ 06 : ప్రపంచ హోమియోపతి వారోత్సవాల ఆరవ రోజున , అత్తిలిలోని ఏఎస్ఆర్‌హెచ్ఎంసి పెరిఫెరల్ ఓపీడీలో భారీ ఉచిత వైద్య మరియు అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఏఎస్ఆర్ హోమియోపతిక్ మెడికల్ కాలేజ్ మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

**- నిశ్శబ్ద హంతకులతో యుద్ధం : ఎన్.సి.హెచ్ చొరవ**

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద కుమార్ పింగళి మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ మరియు ఎముకల బలహీనత వంటి వ్యాధులు నిశ్శబ్ద హంతకులు గా మారాయని హెచ్చరించారు. నేషనల్ కమిషన్ ఫర్ హోమియోపతి ఈ వారాన్ని ప్రజలకు హోమియోపతిని చేరువ చేసేందుకు ఒక దిశానిర్దేశంగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదకర వ్యాధులను ఎదుర్కోవడంలో హోమియోపతి తీపి గుళికలు ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయని, ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా ఈ సమస్యల నుండి బయటపడేందుకు హోమియోపతిలో గొప్ప అవకాశం మరియు మార్గం ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.



**- అధునాతన పరీక్షలు మరియు ఉచిత పోషకాహార మద్దతు**

ఈ శిబిరంలో ఫోర్ట్స్ హెర్బ్స్ మినరల్స్ సహకారంతో అత్యంత ఖరీదైన ఎముకల సాంద్రత పరీక్ష (దీవీణ ఎవర్) ఉచితంగా నిర్వహించారు. దీనితో పాటు వృద్ధులకు మరియు అవసరమైన వారికి మూడు నెలల సగటు రక్త చక్కెర పరీక్ష , థైరాయిడ్ మరియు లిపిడ్ ప్రొఫైల్ వంటి రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఎముకల బలహీనత ఉన్నట్లు గుర్తించిన వారికి నెలకు సరిపడా విటమిన్–డి సప్లిమెంట్లను ఉచితంగా అందజేసి, వారి కోలుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.

**- రేపు ప్రత్తిపాడు క్యాంపస్‌లో ముగింపు మెగా స్క్రీనింగ్ డ్రైవ్**

హోమియోపతి వారోత్సవాల ముగింపు సందర్భంగా రేపు, ఏప్రిల్ 7వ తేదీన, తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడులో ఉన్న ఏఎస్ఆర్‌హెచ్ఎంసి ప్రధాన కాలేజ్ క్యాంపస్‌లో భారీ మెగా స్క్రీనింగ్ డ్రైవ్ నిర్వహించబడుతుంది. ఈ శిబిరంలో కూడా ఉచితంగా ఎముకల సాంద్రత పరీక్షలు మరియు వివిధ రకాల రక్త పరీక్షలు చేయబడతాయి. ఈ అరుదైన అవకాశాన్ని తాడేపల్లిగూడెం మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనంద కుమార్ కోరారు.

**- వైద్య నిపుణుల బృందం**

అత్తిలి శిబిరంలో ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద కుమార్ పింగళి, ప్రొఫెసర్ కదలి శ్రీనివాస్, డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ మమత తేజస్విని మరియు డాక్టర్ ఆర్. ప్రియాంక నేతృత్వంలోని నిపుణుల బృందం సేవలు అందించారు. వీరికి ఉమర్ ఆలీషా ట్రస్ట్ వాలంటీర్లు మరియు విద్యార్థులు సహకరించారు.




# పేదవాడిగా పుట్టటం తప్పు కాదు పేదవాడిగా మరణించటం తప్పు

**–సన్మాన గ్రహీత ఎం. వి. జి. ఆంజనేయులు**

**–నెరుసు చింతయ్య ఆధ్వర్యంలో పట్టణ కళాకారులు సంఘం సన్మానం నభూతో నభవిష్యతి**

గుడివాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) :జీవిత సాఫల్యతను సాధించిన ఉత్తమ ప్రసంగీకులు, పూర్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం వీర గంగ ఆంజనేయులుకు అభిభాషణ సార్వభౌమ బిరుదు ప్రదానం చేశారు. ఆదివారం గుడివాడ ఎన్జీవో హోంలో పట్టణ కళాకారులు సంఘం నెర్సు చింతయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. యూ ట్యూబ్ శ్రవణ సందేశాలు 775 దాటి ప్రజాదరణ పొందిన సందర్భంగా అలాగే పేద కళాకారులకు పింఛన్లు బహూకరించి కళా సేవకు చేయూత





నిచ్చిన సందర్భంగా, బాలసాహిత్యం రచించి ప్రచురించి ప్రచారం చేస్తూ గురువులకే గురువుగా నడుచుకునే ఎంవిజి ఆంజనేయులు కృషి శ్లాఘనీయం అని హాజరైన వక్తలు ముక్త కంఠంతో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ కీర్తి చంద్రికలను దశదిశలా చాటుతున్న పట్టణ కళా, సాహిత్య, కవి, పాత్రికేయ ప్రముఖులను అతిథులుగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. దీనితో సభ నవ్వులతో నిండిపోయింది. మిగిలిన ప్రపంచానికి ఏదైనా తెలుసుకోవాలంటే గూగుల్ ఉంటుందని గుడివాడకు మాత్రం ఆంజనేయులు ఉన్నారని ప్రేక్షకులు హర్షధ్వానాలుతో అభినందించారు. ఆయన విశాల కృషి వివరించడం అంత వీజీ కాదని.. చెప్పాలంటే తెల్లారి పోతుందని ఆయనను ఘనంగా ప్రస్తుతించారు. ఆంజనేయులు జీవితం రిటైర్మెంట్ కే రిటైర్మెంట్ ఇచ్చిందని ప్రశంసించారు. ఆయన భావి జీవితం మరింత పదునుగా ప్రజలకు సేవ చేసేందుకు దీర్ఘాయుష్షు మంచి ఆరోగ్యం జ్ఞాన సంపద భగవంతుడు ఇవ్వాలని సభా సదులు దీవించారు. కార్యక్రమానికి డాక్టర్ నవీన్ కుమార్ స్వాగతం పలికారు. సభకు నెర్సు చింతయ్య అధ్యక్షత వహించారు. ఆంజనేయులు వంటి బహుముఖ ప్రజ్ఞాశాలిని సన్మానించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. వేదికపై పత్రికా సంపాదకులు పల్లెబాట రాజా, సభా వాగ్భూషణ డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు , డిప్యూటీ ఎండీఓ వంగా శ్రీనివాస్ , కృష్ణా ఆర్ట్స్ పివి సత్యనారాయణ, సరిగమ సంగీత పరిషత్ శీరం శ్రీనివాసరావు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ మట్టా రాజా, నరహరిశెట్టి ప్రసాద్, డాక్టర్ బందారు శ్యాం కుమార్, తెలుగు మాష్టారు వి. రాఘవాచారి, సంగాపు కోటేశ్వరి, మరడాని వెంకటేశ్వరరావు, కొడాలి రాజా ఉన్నారు. కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, దర్శకుడు చలసాని మల్లిక్, కవయిత్రులు శకుంతల, ముందూరు లక్ష్మీ, చోడవరపు రూప, పొట్లూరి రమాదేవి, కాకొల్లు భస్మాకరావు, మాటూరి రంగనాథ్, బిసి ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కనుమూరి ఆంజనేయ ప్రసాద్, త్రిపురనేని సురేష్, దండమూడి సీతారామ స్వామి, మరీదు శ్రీనివాసరావు, ఎస్సీఈఆర్టీ అధికారి శ్రీమన్నారాయణ, బొర్రా శ్రీనివాస్, రెడ్డిపాలెం గ్రామ ప్రజలు పట్టణ ప్రముఖులు, కళాకారుల సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కుమారి మరీదు జయిన్య బృందం నాట్య ప్రదర్శన, కడప సాయికృష్ణ రింగ్ డాన్స్, నవీన బృందం సినీగీతాలాపన కార్యక్రమానికి హైలెట్స్ గా నిలిచాయి. సన్మాన గ్రహీత ఎంవిజి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంతో పేద కుటుంబం నుంచి వచ్చిన తాను టీచర్ గా, జూనియర్ లెక్చరర్ గా, ఎపిపిఎస్సీ ద్వారా డైట్ ప్రిన్సిపాల్ గా అంచెలంచెలుగా ఎదిగి కేవలం జ్ఞాన తృష్ణతో, వృత్తి పరమైన అవసరాలతో బాల సాహిత్యం సృష్టించిన జ్ఞాపకాలు పంచుకున్నారు. పేదవాడి గా పుట్టడం తప్పు కాదని, బద్ధకంతో పేదవాడి గా గిట్టటం తప్పు అని చెప్పారు. తనకు ఇంత భారీ ఎత్తున సన్మానం జరగడం ఊహించని సంతోషమన్నారు. నభూతో నభవిష్యతి అన్న రీతిలో నెర్సు చింతయ్య, కొడాలి రాజా , మల్లికార్జున నాయుడు బృందం చేసిన ఈ సన్మానం ఎప్పటికీ మరిచిపోలేనిదిగా వర్ణించారు. సభలో తనపై ప్రేమతో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. సభకు మట్టా రాజా వందన సమర్పణ చేశారు.

## గ్రామాలలో పారిశుధ్యం, పరిసరాల శుభ్రత లక్ష్యంగా పంచాయతీ సిబ్బంది ఉండాలి

**–పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



పెనమలూరు, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) గ్రామాలలో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా స్వచాంధ్ర కార్పొరేషన్ అంచనాలకు అనుగుణంగా పంచాయతీ సిబ్బంది నిబద్ధత కలిగి ఉండాలని ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ కోరారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కార్యాలయంలో స్వచాంధ్ర కార్పొరేషన్ ద్వారా సమకూర్చిన చెత్త సేకరణ మూడు చక్రాల సైకిళ్లను,అధికారులు సిబ్బందికి అందించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంపొందించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల నాయకత్వంలో స్వచాంధ్ర కార్పొరేషన్ ఉన్నత అంచనాలను రూపొందించుకుని, పంచాయతీరాజ్ వ్యవస్థలో మెరుగైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారని, చెత్తసేకరణ కొరకు పారిశుధ్యకార్మికులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేయడం ద్వారా చెత్తసేకరణ సులువుగా ఉండేలా కృషి చేస్తున్నామని, పంచాయతీ అధికారుల సూచనల మేరకు సిబ్బంది నిబద్ధత కలిగి ఉండటం ద్వారా గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచడం, తద్వారా వ్యాధులు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతామనిస్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యం కాపాడటం ద్వారా, ఆయుష్షు పెరుగుతుందని, వ్యక్తిగతంగా శరీర దృఢత్వం కలిగి, కుటుంబజీవన పరిస్థితుల్లో ఉత్సాహాన్ని కలిగి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్ ముసునూరు నిర్మల్ కుమార్ శ్రీనివాసరావు సుంకర రమేష్ కొమ్మునేని శ్రీనివాసరావు కొమ్మినేని వెంకటేష్ పందుల రజిని తెలుగుదేశం పార్టీ నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై ఆకస్మిక దాడి

**ఏడుగురు అరెస్ట్, 1400నగదు స్వాధీనం**

**– వన్ టౌన్ సి. ఐ.కొండపల్లి శ్రీనివాస్**




గుడివాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) : గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేటలో ఆదివారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో గవన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్, ఎస్.ఐ.సత్యనారాణ తమ సిబ్బందితో దాడిచేసారు. ఆకస్మిక దాడి నిర్వహించడంతో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి సుమారు రూ.1400లు నగదు, 52 పేక ముక్కలను స్వాధీనపరచుకున్నామన్నారు. ఏడుగురు వ్యక్తులలో నలుగురు వ్యక్తుల పై పూర్వ నేర చరిత్ర కలిగి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా సి. ఐ. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గోవులతో ఆరోగ్యం ఆనందం


**-- గోవర్ధనపురం గోశాల నిర్వాహకులు దొడ్డా మహేష్**



విశాఖపట్నం, నేటి శుభోదయ ::: నిరంతరం గోవుల సేవలో నిమగ్నమవుతూ.. గోమాత ను ఆరాధిస్తూ తన జీవితాన్ని సార్ధకం చేసుకుంటున్నారు శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం, పెదగుజ్జువాడ గ్రామానికి చెందిన దొడ్డా మహేష్.అవనీర్ గ్రానైట్స్ పేరిట వ్యాపారం చేస్తున్నప్పటికీ.. గోవులను సంరక్షించడం, పంచగవ్యాలు ప్రయోజనాలు తెలియజేయడం, గో ఆధారిత వ్యవసాయానికి ఊతమివ్వడం తనకు ఎంతో ఆనందమిస్తుందని చెబుతున్నారు మహేష్. పెదగుజ్జువాడ గ్రామం లో గోవర్ధనపురం గోశాల ను నిర్వహిస్తున్న మహేష్.. దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆవులను సంరక్షించి వాటి ద్వారా ప్రయోజనాలను పది మందికి అందిస్తున్నారు. గుజరాత్ కు చెందిన కాంక్రేజ్, పంజాబ్ కు చెందిన సాహివాల్, రాజస్థాన్ కు చెందిన రాఠి, పుంగనూరు కు చెందిన చిన్న పరిణామం ఆవులు, తార్ ఎడారి ప్రాంతానికి చెందిన తార్ పార్కర్ ఆవులను సంరక్షిస్తున్నారు.తను ఏర్పాటు చేసిన గోశాల ద్వారా స్వచ్ఛమైన, నాణ్యమైన పంచగవ్యాలను అందజేస్తున్నారు. సింహాచలం గోశాల లో ఏప్రిల్ 1 నుండి ఐదు రోజుల పాటు జరిగిన శబల భోజనాలు పండుగ సందర్భంగా తమ గోశాల కు చెందిన గోవులను ప్రదర్శించడం తో పాటు గో ఆధారిత ఉత్పత్తుల కూడిన స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.అలాగే శబల భోజనాలు తయారీ కి వీలుగా కొంత పాలు, నెయ్యి విరాళంగా అందజేశారు. అలాగే పెద్దగుజ్జువాడ, చినగుజ్జువాడ కు చెందిన 40 మంది రైతులకు గో ఆధారిత వ్యవసాయం చేసేందుకు వీలుగా అవగాహన



కల్పించేందుకు దొడ్డా మహేష్ నడుంబిగించారు. పశుపోషణ విషయం లో మెలుకువలు తెలిపేందుకు ముందుకొచ్చారు. 40 మంది రైతులకు ఇన్పుట్స్ ఇచ్చి,వారు వ్యవసాయం చేసుకునేందుకు విలువ తోడ్పాటునందించి ఊరికి భరోసాగా నిలవనున్నారు. 40 మంది రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసే బాధ్యతను కూడా దొడ్డ మహేష్ సభల భోజనాల పండుగ సాక్షిగా



తీసుకున్నారు.ప్రకృతి సేద్యం.. పశుపోషణ కు దొడ్డా మహేష్ చేస్తున్న కృషిని ప్రకృతి ప్రేమికులు, గో ఆధారిత వ్యవసాయాన్ని కాంక్షిస్తున్న వారు ప్రశంసిస్తున్నారు. రైతులు గోవులకు దూరం కావడం సరికాదని, పాడిపంటల పట్ల ఆసక్తి చూపుతూ గో ఆధారిత వ్యవసాయం చేయడానికి ముందుకు రావాలని దొడ్డ మహేష్ కోరుకుంటున్నారు. అవుతో అనంతం, అభివృద్ధి,ఆరోగ్యం, ఆనందం, ఆధ్యాత్మికం, ఆర్థికం సమకూరుతుందని మహేష్ తెలిపారు.

## ఫలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి

**– అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలోకి పిఠాపురం రైల్వే స్టేషన్**

**– రూ.37.25 కోట్లతో అభివృద్ధి పనులు**

**– మారనున్న పిఠాపురం రైల్వే స్టేషన్ రూపురేఖలు**



పిఠాపురం, ఏప్రియల్ 06 : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ కృషితో పిఠాపురం రైల్వే స్టేషన్ సకల సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు కానుంది. పిఠాపురం స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేయాలని ఆయన చేసిన ప్రతిపాదనలకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. రూ.37.25 కోట్లతో స్టేషన్ లో మౌలిక వసతులు అభివృద్ధి చేయనుంది. గత పిఠాపురం పర్యటనలో పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లిన సందర్భంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు అశుభ్రత, దుర్గంధం వెదజల్లుతుండడాన్ని చూశారు. రైల్వే స్టేషన్ పరిసరాలను తక్షణం శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో సమావేశం సందర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్చించారు. ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమైన పిఠాపురంలోని రైల్వే స్టేషన్ కి దూర ప్రాంతాల నుంచి యాత్రికులు వస్తారని, వారి సౌకర్యార్థం అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ పిఠాపురం స్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చింది. స్టేషన్ భవనం, ముఖద్వారంతోపాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలతో కూడిన విశ్రాంతిగది నిర్మాణం, అత్యాధునిక టాయిలెట్లు, డ్రైనేజీ వ్యవస్థ, కేబులింగ్, ప్లాట్ ఫారం అభివృద్ధి, షెల్టర్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టనుంది. ఈ సందర్భంగా అడిగిన వెంటనే పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, తక్షణం స్పందించిన రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్ కి, పిఠాపురం అభివృద్ధికి నిరంతర మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న అమరావతి రైతులు



విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా రాజధాని ప్రాంతం రైతులు, మహిళలు అమ్మ వారికి సారె, చీర, సంభారాలతో సోమవారం ఉదయం 8 గంటలకు కొండవీడు వాగు ఆనకట్ట ప్రాంతం నుండి పాదయాత్రగా బయలుదేరి ప్రకాశం బ్యారేజ్ మీదుగా శ్రీ కనకదుర్గ నగర్, లిఫ్ట్ వైపు నుండి ఇంద్రకీలాద్రి చేరారు. అమరావతి రైతులకు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ) కనకదుర్గ నగర్ ఎంట్రన్స్ లో స్వాగతం పలికి వారితో పాటు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్ ఆధ్వర్యంలో అర్చకబృందం ప్రధాన రాజగోపురం వద్ద రైతులను స్వాగతించి శ్రీ కనక దుర్గమ్మ వారి దర్శనం చేయించారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి కుంకుమ, ప్రసాదాలను చైర్మన్, ఈవో లు అందజేశారు. రైతులంతా అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు.

## శ్రీ జగన్మాతకు బంగారు డైమండ్ సూత్రాలు బహూకరణ



విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– విజయవాడకు చెందిన జి. శరత్ బాబు కుటుంబంతో కలిసి 22 గ్రాముల బరువు గల బంగారు డైమండ్ సూత్రాలను, సుమారు నాలుగు లక్షల విలువైన వస్తువును ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ ని కలిసి విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలను అందించాలి

**: విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర**




విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రజలకు ఉన్న సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్రా అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో కమిషనర్ ధ్యానచంద్ర నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు తెచ్చే సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలను అందించాలని, ఈ వారం వచ్చిన సమస్యలకు శనివారం కల్లా పరిష్కారం అందించేటట్లు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సోమవారం వచ్చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 19 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 11, ప్రజారోగ్యం 3, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ విభాగం 1, హౌసింగ్ 1, యూసీడి 1.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ డి.చంద్రశేఖర్, ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) సృజన, అకౌంట్స్ ఆఫీసర్ బి. సత్యనారాయణమూర్తి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్)చంద్రశేఖర్, ఆర్ ఎఫ్ ఓ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ పి.మోహన్ బాబు, ప్రభాకర్, వి ఏ ఎస్ డి.హరీష్, బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల లోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బోండా ఉమా



విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– సెంట్రల్ నియోజకవర్గంలోని 60వ డివిజన్ వాంబే కాలనీలో "జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సందర్శించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా పాఠశాల వంటశాల, పరిసరాల పరిశుభ్రత, క్రీడా సామాగ్రి, ఆట వస్తువులను ఎమ్మెల్యే బోండా ఉమా పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డులు, బియ్యం నిల్వలు, రోజువారీ మెనూ బోర్డును నిశితంగా పరిశీలించి, నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే బొండా ఉమా భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యం

**–గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**–రూరల్ మండలం శేరివేల్పూరు లో పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) నీటి భద్రత, సాగునీటి సంఘాల బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నీటి భద్రతలో రైతులు, ప్రజలు భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గుడివాడ మండలం శేరివేల్పూరు గ్రామంలో నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ చెరువులో పూడికతీత పనులను నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి బొట్టును వృధా కాకుండా చెరువుల్లో నింపుకొని పొదుపుగా సాగునీటికి, తాగునీటికి ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నీటి భద్రత అంశంలో రైతుల్ని, ప్రజల్ని భాగస్వాములను చేయాలన్నారు.రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందన్నారు. ఇందుకోసం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని చెరువులను గుర్తించి అందులో పూడిక తీత పనులను చేపట్టాలన్నారు.అంతేకాకుండా రైతులు సాగునీటి సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి సంపూర్ణ అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రాము అన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని నీటిని నిలువ చేసుకొని శుద్ధిచేసి పొదుపుగా ప్రతి ఇంటికి సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడ్లవల్లేరు మార్కెట్ చైర్మన్ రవి, మండల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, డిఈ ఇరిగేషన్ భరత్, ఏఈ బేగ్, ఎంపీడీవో విష్ణు ప్రసాద్,డీసీ చైర్మన్లు కుటుంబరావు,ఏసుబాబు, సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, కూటమి నాయకులు వీరభద్రరావు,దేసిపతి, కొడాలి రామరాజు, ఈడే మోహన్,మెకా వెంకటేశ్వరరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, బుర్ర ధన కోటేశ్వరరావు, రాజు, అనగాని నాగేంద్రం, చప్పిడి బ్రహ్మం, నారాగాని బాలాజీ, ఓగిరాల శివ, కట్ట ఎర్రబాబు, ఒక్కల గద్ద కాశయ్య, వీర వరపు ఏసుబాబు, వీరవారపు వంశీ,రషీద్ బేగ్,సుబ్బారావు,నాని, చిన్నబాబు, శేషగిరి, స్వామి, అన్నవరపు నాగరాజు, సూరగని సూరిబాబు, బొర్రా నాగేశ్వరరావు,చలాసాని శ్రీధర్, పలువురు అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# శాశ్వత ప్రజా రాజధానిగా అమరావతి


**అమరావతిని నాశనం చేసింది జగన్ కాదా**

**రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు**

**టిడిపి రాష్ట్ర అధికారి ప్రతినిధి పాతర్ల రమేష్ ...**




అమరావతి ఏప్రిల్ 6 నేటి శుభోదయ ప్రతినిధి: జగన్ ఐదేళ్ల పాలనలో అంధకారంలో పడిన అమరావతి భవిష్యత్ ఇప్పుడు శాశ్వత రాజధానిగా రూపుదిద్దుకునేందుకు మార్గం సుగమమైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు అమరావతిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక రాష్ట్ర రాజధానికి పార్లమెంట్ నేరుగా చట్టబద్ధత కల్పించడం భారత చరిత్రలోనే అరుదైన ఘట్టమని. ఇకపై పాలకులెవరు వచ్చినా అమరావతి అస్తిత్వాన్ని కదిలించలేరన్న భరోసా ఈ బిల్లుతో లభించిందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అనురావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన రాష్ట్ర పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు 2024 జూన్ 2 నుండి అమరావతిని రాష్ట్ర రాజధానిగా చట్టం ద్వారా గుర్తిస్తున్నట్లుగా బిల్లు పాస్ చేయడం హర్షణీయమని ఆయన కొనియాడారు దేశంలోని 40 పార్టీలు మద్దతు పలికిన అమరావతి అభివృద్ధికి వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతున్నారు. అమరావతిని రాజధానిగా ఆమోదించేందుకు 11 పార్టీలకు సంబంధించిన 17 మంది ఎంపీలు ఇందులో పాలుపంచుకున్నారని ఆయన తెలిపారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు 10 పార్టీలు మద్దతు తెలిపాని ఆయన అన్నారు అమరావతి రాజధానిగా అభివృద్ధి చెందడం ఇష్టం లేని వైసీపీ ఎంపీలు సభ నుంచి వాకౌట్ చేయడం దుర్మార్గమన్నారు. రాజ్యసభ ముందు ఈ బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో చట్టరూపం దాల్చుతుందని ఆయన తెలిపారు 26 జిల్లాల అభివృద్ధికి ఆదాయ వనరు మన అమరావతి, 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాల కల్పవల్లి అమరావతి, 16 వేల పంచాయతీల సంక్షేమానికి నిక్షేపం మన ప్రజా రాజధాని అని ఆయన చెప్పారు నాడు శంకుస్థాపనలో కలిపిన పవిత్ర జలాలు, మట్టి సాక్షిగా. నేడు అమరావతి ప్రపంచ పటంలో సగర్వంగా తల ఎత్తుకోబోతోందని. ఇది ఆంధ్రప్రదేశ్ విజయమని ఆయన కొనియాడారు రాజధాని కోసం భూములిచ్చిన రైతులపై అక్రమ కేసులు బనాయించి, మహిళా రైతులను సైతం రోడ్లపై ఈడ్చుకెళ్లిన ఘోర కలిని చూశాం. 1631 రోజులకు పైగా రైతులు చేసిన పోరాటం వారి కుట్రలకి నిలువుటద్దమని ఆయన విమర్శించారు. గత ఐదు సంవత్సరాల్లో వైసిపి పాలన చేతకాకపోవడం వల్లే రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన 34 వేల ఎకరాల భూమిని సద్వినియోగం చేసుకోలేక రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేశారని ఆయన విమర్శించారు ప్రజా రాజధాని అమరావతికి చట్టభద్రత కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం పెడితే జగన్ రాకుండా బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లి వారం తర్వాత వచ్చి నాలుగు గోడల మధ్య నాలుగురు సెలెక్టెడ్ జర్నలిస్టులతో ప్రెస్ మీట్ పెట్టడం మీ చిత్తశుద్ధికి అద్దం పడుతుందని ఆయన విమర్శించారు అమరావతికి చట్టబద్ధత లభించడంతో వైసిపి నాయకుడు గందరగోళానికి గురయ్యారని గతంలో మూడు రాజధాని పేరుతో మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన జగన్ ఇప్పుడు "మావిగన్" పేరుతో మూడు జిల్లాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశాడని ఆయన విమర్శించారు అమరావతి నాశనం చేసింది నువ్వు కదా ? జగన్ మూడు రాజధానులు పేరుతో కులాల మధ్య. మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నించింది నువ్వు కదా? జగన్ అని ఆయన ప్రశ్నించారు అమరావతిలో రైతుల నుంచి కాంట్రాక్టర్ల వరకు అధికారులనుంచి నాయకుల వరకు అందరిపై కేసులు పెట్టి వేధింపులకు గురి చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా? అని ఆయన మండిపడ్డారు ప్రజా రాజధానిపై ఎన్నికల ముందు ఒక విధంగా. అధికారంలోకి వచ్చిన తర్వాత మరొక విధంగా, మాట్లాడి రాష్ట్ర వినాశనమే లక్ష్యంగా వ్యవహరించిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనని ఆయన విమర్శించారు రూపాయి కూడా తీసుకోకుండా రాజధాని నిర్మాణం కోసం భూమి ఇచ్చిన రైతు త్యాగాలను అవమానించేలా కించపరిచేలా వైసిపి నేతలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్ళు ప్రపంచం ఇచ్చే రాజధానిగా అమరావతి తయారు అవుతుందని. ఇప్పటికీ ఎప్పటికీ ప్రజా రాజధాని సేల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని ఆయన కొనియాడారు నా రాజధాని ఏది అని ఆరు కోట్ల ఆంధ్రుల ఆవేదనలతో అడిగిన ప్రశ్నకు కాలం ఈరోజు ముక్తకంఠంతో సమాధానం చెప్పిందని ఆయన తెలిపారు పదేళ్ల నిరీక్షణ ఐదేళ్ల అణిచివేత వేల రోజుల ఎండనక వాననక రోడ్లపై రైతులు చేసిన ధర్మ పోరాటం వీటన్నిటి ఫలితమే నేడు పార్లమెంట్ సాక్షిగా అమరావతికి సగాధంగా పట్టాభిషేకం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు 33 వేల ఎకరాల భూములిచ్చిన రైతుల త్యాగాలు వృధా పోలేదని. లాంటి దెబ్బలు తిన్నా అవమానాలు ఎదురైనా "అమరావతి మా రాజధాని" అన్న గొంతుకలకు నేడు దేశ అత్యున్నత చట్టసభ వేదిక గా గౌరవం దక్కిందని ఆయన తెలిపారు పెట్టుబడిదారులు పెట్టుబడులు పెట్టేందుకు వెనుకాడనిచోట అభివృద్ధి కుంటుపడిన చోట. ఇప్పుడు చట్టబద్ధమైన రక్షణ లభించిందని ఆయన అన్నారు నాడు చెందిన ప్రతి కన్నీటి చుక్క నేడు అద్భుత నగరం నిర్మాణానికి పునాది కాబోతుందని చరిత్రలో కొన్ని నిర్ణయాలు ఆలస్యం కావచ్చు కానీ. సత్యం ఎప్పుడూ ఓడిపోదని ఆయన తెలిపారు రాజధాని కోసం తీసుకున్న అప్పులకు కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీ వహిస్తుందని రాజధానిలో మిగులు భూములు అమ్మగా వచ్చిన డబ్బులతోనే అప్పులు చెల్లిస్తామని. ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేయమని తమ ప్రభుత్వం




తెలిపిందని ఆయన తెలిపారు కోటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక అమరావతి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పాతర్ల రమేష్ తెలిపారు.

# 80 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.80 లక్షలు పైన విలువైన చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– అమరావతి అంటే దేవతల రాజధాని అని, అంత గొప్ప పేరును మార్చి మావిగన్ అని పెట్టాలని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్నారంటే ఆయన మానసిక స్థితి గురించి ప్రజలు ఆలోచించాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. తమ ప్రభుత్వం రాగానే అమరావతిని మార్చేస్తానని జగన్ చెబుతున్నారని, అమరావతిలో ఒక్క ఇటుకను కూడా జగన్ కదిలించలేరని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఉదయం తూర్పులోని 2వ డివిజన్ మాచవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. నియోజకవర్గ పరిధిలోని 80 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.80 లక్షలకు పైగా విలువైన సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కులను ఎమ్మెల్యే గద్దె లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్‌ను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఆయన కడపలో ప్రభుత్వం తరపున చేపల విక్రయించే దుకాణానికి 'ఫిష్ ఆంధ్రా' అనే పేరు పెట్టి ప్రారంభించిరని, ఇలాంటి ఆలోచన ఏ ఒక్కరికైనా వచ్చిందా అని ఆనాడు ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు రాజధానికి మావిగన్ అనే పేరు పెట్టాలని అంటున్నారని, వారి ఆలోచనలు అన్నీ గొడ్డలి, గన్ చుట్టూనే తిరుగుతుంటాయన్నారు. క్రీస్తు పూర్వమే అమరావతి ఉందన్నారు. అమరావతి అప్పట్లో ధాన్యకటకం పేరుతో శాతకర్ణ వంశ రాజుల రాజధానిగా విలసిల్లిందని చరిత్ర ఆధారాలు ఉన్నాయని చెప్పారు. బౌద్ధం కూడా విశేషంగా ఈ ప్రాంతంలో విస్తరించిందని, మరికొందరు రాజులు దేవతల రాజధాని అమరావతి అని పేరు పెట్టుకొని రాజధానిగా చేసుకొని పరిపాలించారని. చరిత్ర పరిశీలించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధానికి అమరావతి అని గొప్పగా పేరు పెట్టారన్నారు. అమరావతికి చట్టబద్దత కల్పించినా వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాగానే రాజధానిగా అమరావతిని తీసివేస్తానని జగన్ అనడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో ప్రతి ఉగాది, దసరా పండుగకు ముందు తాను వైజాగ్ వెళు తున్నానని, అక్కడి నుంచే పాలన సాగిస్తానని జగన్ చెప్పేవారని గుర్తుచేశారు. జగన్ ఐదు సంవత్సరాల పాలన ముగిసినా అమరావతిలోనే ఉన్నారన్నారు. పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టంలో సవరణ చేసి అమరావతికి చట్టబద్ధత కల్పించామని, భవిష్యత్తులో జగన్ మోహన రెడ్డి అమరావతిలో ఒక్క ఇటుకను కూడా కదపలేరని గద్దె రామమోహన్ ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్‌రెడ్డి మనస్తత్వాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని, జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఏవిధమైన నష్టం వస్తుందో ప్రజలు ఊహించాలని చెప్పారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని స్పష్టమైందని గద్దె చెప్పారు. పార్లమెంటులోని అన్ని పార్టీలూ అమరావతి బిల్లును సమర్థిస్తే, ఒక్క వై.ఎస్.ఆర్.సి.పి.నే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో పేదవాడి వైద్యానికి సి.ఎం.ఆర్.ఎఫ్. క్రింద ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒక వైపు ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూనే, మరో వైపున సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులు, ఎల్‌వోసీల ద్వారా వైద్యచికిత్సలకు అయిన ఖర్చులను కూడా అందజేస్తోందని చెప్పారు. ఇవే కాకుండా తూర్పులోని పేదలకు తన సొంత నిధులతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆర్థిక సహాయం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దాసరి గాబ్రియేలు, సుగసాని కృష్ణప్రసాద్, రత్నశ్రీ, గుత్తికొండ కృష్ణ ప్రసాద్, పడాల గంగాధర్, దయాల శిరీషా గాంధీ, దోమకొండ రవి, రత్నం రమేష్, బి.అజయ్ కుమార్, పీరుబాబు, కొక్కెర తిరుపతయ్య, రాయి రంగమ్మ, పఠాన్ హయత్ ఖాన్, షకీలా, పల్లి దుర్గాప్రసాద్, భాగం సాయి ప్రసాద్, నూతి శ్రీను, పడమట సతీష్ చంద్ర, లేదు గల్లా రవి.ఇంకా అనేకమంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సౌర విప్లవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపి కేశినేని చిన్ని**

విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):– సౌర విప్లవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ ఇస్లాంపేట బిఆర్పి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ఆక్సిజనీ ఇన్ఫ్రా సోలార్ సర్వీసెస్ కార్యాలయాన్ని సోమవారం ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ సౌర శక్తితో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ను ఉపయోగించుకోవడం వల్ల విద్యుత్ బిల్లుల నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలనుకునే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ యోజన పథకానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రోత్సాహం అందిస్తుందన్నారు.సోలార్ ప్యానల్స్ ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, ప్రతి ఒక్కరు పీఎం సూర్య ఘర్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. స్థానికంగా 'ఆక్సిజినీ ఇన్ఫ్రా సోలార్ సర్వీస్' ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లి'పి.ఎం. సూర్య ఘర్' లి పథకం కింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు భారీ ప్రయోజనాలను అందిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా వినియోగదారులు గరిష్టంగా రూ. 78,000 వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందనీ, ఎటువంటి ముందస్తు చెల్లింపు లేకుండానే అన్ని జాతీయ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తారన్నారు. సోలార్ సిస్టమ్ ఏర్పాటు కోసం ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం అమలకు వెసులుబాటు కల్పించినట్లు ఎంపీ తెలిపారు. సౌర విప్లవంలో భాగస్వాములు కావాలనుకునే ప్రతి ఒక్కరూ పి యం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానల్స్ ను ను ఏర్పాటు చేసుకోవచ్చు అన్నారు. ఈ పథక అమలులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, సోలార్ పలకలు నెలకొల్పే చేసుకునేలా సంస్థల ఏర్పాటుకు అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సిజని ఇన్ఫ్రా సోలార్ సర్వీసెస్ సంస్థ డైరెక్టర్ ఘంటా శరత్ బాబు, మేనేజింగ్ పార్ట నర్ షేక్ అబ్దుల్లా, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా, జిల్లా అధ్యక్షులు ఎస్.కె కరీముల్లా, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు మొహమ్మద్ అన్సర్, తెలుగు మహిళ అధ్యక్షురాలు షేక్ నసీమా, మార్కెట్ యార్డ్ కమిటీ ఉపాధ్యక్షులు పాల మాధవ, ఐ టి డి పి అధ్యక్షులు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):- సెంటర్ నియోజకవర్గంలోని అజిత్ సింగ్ నగర్ పైపుల్ రోడ్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ జిల్లా బీజేపీ నాయకురాలు బొమ్మదేవర రత్నకుమారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర హెడ్ క్వార్టర్ ఇంచార్జ్, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీనివాసరాజు హాజరై జెండా ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగతం చేయవలసిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది దేశం అభివృద్ధి పథంలో నడవటానికి పార్టీ ఏ విధంగా దోహదపడుతుంది అనే అంశాన్ని ప్రజలకు వివరించారు. పార్టీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు వస్త్ర బహుకరణ చేసి, వారిని గౌరవించి, వారికి స్వీట్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షులు గొట్టుముక్కల రమేష్ రాజు సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో తూములూరి చైతన్య శర్మ, బీజేపీ సెంట్రల్ ఇంచార్జి నామిశెట్టి వెంకట్, జొన్నవిత్తుల రామకృష్ణ, నెమలికంటి సతీష్, పద్మజ, సామంతకుర్తి నాగ సాయి, సామంతకుర్తి నాగ దుర్గ, అవులమంద వీరబాబు, అమ్మనమంచి ప్రభాకర్, రాజ్యలక్ష్మి, శ్యాం సుందర్, ముప్పిడి కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, ఏప్రిల్ 6 (నేటి శుభోదయ):- మాచవరం డౌన్ శ్రీ సీతారాముల 16వ కళ్యాణ మహోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సోమవారం హాజరయ్యారు. సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్యక్రమ నిర్వహణ కమిటీ ప్రతినిధులతో కలిసి వేలాది మందికి జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీ చిన్ని పాల్గొన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ గా ఇటీవల వరకు సేవలందించిన వల్లభనేని రాజేశ్వరి తో పాటుగా డివిజన్ టీడీపీ ఇంచార్జ్ వల్లభనేని సతీష్ ను ఎంపీ, ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించారు. గత ఐదు సంవత్సరాల్లో 26వ డివిజన్ ని అభివృద్ధి పదంలో నడిపించి, డివిజన్ అభివృద్ధికి కృషి చేసినందుకు కార్పొరేటర్ రాజేశ్వరిని షీల్డ్ ఇచ్చి, శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ కమిటీ సభ్యులు, డివిజన్ కూటమి నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీవై అధ్యక్షుడు బోడె రామచంద్రయ్య యాదవ్ నిరాహారదీక్షకు జిల్లా నేతల మద్దతు

**గుడివాడ నియోజకవర్గ యూత్ కన్వీనర్ బోయిన భిక్షు యాదవ్**



గుడివాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర అమర నిరాహార దీక్షకు మద్దతు ఇస్తామని గుడివాడ బీసీ సంఘం నేతలు, గుడివాడ నియోజకవర్గ బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. బీసీల కోసం బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు పూర్తి మద్దతిస్తామంటూ కృష్ణాజిల్లాలోని అన్ని నియోజకవర్గ బీసీవై పార్టీ నాయకులు బీసీ సంఘాలు ఒకే తాటిపైకి వచ్చారు.అయిదు డిమాండ్లు నెరవేరేవరకు మా నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ చేసేటువంటి అమరణ నిరాహార దీక్షకు పూర్తి మద్దతి ఇచ్చి మా ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామని అన్నారు. కార్యక్రమంలో బీసీవై పార్టీ గుడివాడ నియోజకవర్గం యూత్ కన్వీనర్ బోయిన భిక్షం యాదవ్, ఆంధ్రప్రదేశ్ బీసీ మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ దారం నాగరాణి,పామర్రు నియోజకవర్గ బీసీవై యూత్ కన్వీనర్ బాబి, గుడివాడ యాదవ సంఘం ప్రెసిడెంట్ డొక్కు రాంబాబు, మెరుగుమాల సతీష్, బొమ్మన బోయిన బాలాజీ, కందుల నాగరాజు, లోయ రాజేష్, లోయ వెంకటేశ్వరరావు, ఆర్ వి ఎల్ నరసింహారావు, గొరిపర్తి మురళి, పాల్గొని రామచంద్ర యాదవ్ బీసీల కోసం చేసే ధర్మదీక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మచిలీపట్నంలో ఆదర్శ ప్రేమ వివాహం

**- ప్రేమకు కొత్త నిర్వచనం**



మచిలీపట్నం,ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మచిలీపట్నంలో ఒక యువతి తన ప్రేమను నిలబెట్టుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ప్రేమకు రూపం, ఎత్తు, అందం వంటి భేదాలు లేవని, కులంమతం కూడా అడ్డుకావని ఈ జంట మరోసారి నిరూపించింది.రాజుపేటకు చెందిన యువతి, మరుగుజ్జు వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అదే ప్రాంతానికి చెందిన వేముల శశి మరియు ఓ ముస్లిం యువతి మధ్య 9వ తరగతిలో ప్రారంభమైన స్నేహం క్రమంగా ప్రేమగా మారి, ఇప్పుడు వివాహ బంధంగా మారింది.యువకుడు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తుండగా, యువతి మెడికల్ షాప్‌లో పనిచేస్తోంది. ప్రేమలో ఎలాంటి అడ్డంకులు లేవని నమ్మిన ఈ జంట తమ నిర్ణయంపై నిలబడింది.అయితే ఈ ప్రేమ వివాహానికి పెద్దల అంగీకారం లభించలేదు. యువతి తల్లిదండ్రులు, బంధువులు ఈ వివాహానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనితో యువజంటకు కుటుంబ సభ్యుల నుండి ఒత్తిడి పెరిగింది.తమ ప్రేమను కాపాడుకోవాలనే ఉద్దేశంతో యువజంట ఇనుకుదురుపేట పోలీసులను ఆశ్రయించింది. తమకు భద్రత కల్పించాలని పోలీసులను కోరింది.ప్రేమకు హద్దులు లేవని, నిజమైన అనుబంధం ఉంటే ఎలాంటి అడ్డంకులు ఎదురైనా దాటవచ్చని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది

# ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుంటాం... రైతన్నకు తోడుగా ఉంటాం

**: సంగం లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

**ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో రైతుల ఆనందోత్సాహాల మధ్య జలసిరి పండుగ....**

సంగం,తేదీ 6 ఏప్రిల్ 2026 ...: సంగం మండలం గాంధీజనసంఘం వద్ద గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి రూ.84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్‌లో పూడికతీత పనులను లాంఛనంగా పనులను ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలి సీఎం చంద్రబాబునాయుడు గారి పిలుపు మంత్రి ఆనం సారథ్యంలో ఆత్మకూరు నియోజక వర్గంలో ప్రతి నీటిబొట్టును కాపాడడమే సంకల్పంగా “జలసిరి’ సంగంలో చేపట్టిన జలసిరి కార్యక్రమానికి భారీగా విచ్చేసిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, అన్నదాతలు

### మంత్రి ఆనం కామెంట్స్

జల వనరులను కాపాడుకోవడమే లక్ష్యంగా జలసిరి కార్యక్రమం వంద రోజుల్లో సాగునీటి వనరుల భద్రతకు ప్రణాళిక జిల్లాలో కాలువలు, చెరువులో పూడికతీత పనులు, పంట కాలువల అభివృద్ధి మొదలైన 1979 పనులకు జిల్లాలో 62 కోట్లు మంజూరు... ఆత్మకూరుకు 12 కోట్లు మంజూరు..సోమశిల, కండలేరు జలాశయాలు నెల్లూరు జిల్లాకు వరప్రసాదినీ... తమ ప్రభుత్వ సమర్థవంతమైన నీటి భద్రత ప్రణాళిక వలన సోమశిల, కండలేరు జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయిఈ రెండు జలాశయాల్లో పుష్కలంగా నీటిని భద్రపరచుకుంటే మూడేళ్లు మన జిల్లా రైతాంగానికి, ప్రజలకు సాగునీటికి, తాగునీటికి డోకా లేదు అన్ని ప్రాజెక్టులను కూడా బాధ్యతతో కాపాడుకుంటున్నాం గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది జిల్లాలో సంగం, నెల్లూరు పెన్నా బ్యారేజ్ ల నిర్మాణాలన్నీ తమ ప్రభుత్వ హయాంలోనే మళ్లీ ఇప్పుడు 80 కోట్ల పెండింగ్ పనులను తమ ప్రభుత్వం చేపడుతుందిసోమశిల, ఉత్తర దక్షిణ కాలువల విస్తరణ, అభివృద్ధికి నిధులు మంజూరు చేసాం సోమశిల ఉత్తర కాలువ ద్వారా రాళ్లపాడు వరకు నీటిని అందిస్తున్నాం సోమశిల హై లెవెల్ కెనాల్ ద్వారా మర్రిపాడు మండలానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నాం సంగం బ్యారేజ్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు చీణూ కూటమి పాలనలో ఇప్పటికే ఆత్మకూరు నియోజకవర్గంలో 28 కోట్లతో 359 ఇరిగేషన్ చెరువులు,కాలువల అభివృధి పనులు చేపట్టాం.. తమ ప్రభుత్వం తమ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి 20,000 చొప్పున జిల్లాలో 372 కోట్లు జమ చేసాం గడిచిన ఐదేళ్ల ప్రభుత్వంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు... జలశయాలు, చెరువులు, కాలువలన్నీ నీరు లేక కళాహీనంగా మారాయిమళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు గారు వినూత్న ఆలోచనతో రాష్ట్రంలో భూగర్భ జలాలను భద్రపరిచేందుకు...ప్రతి నీటిబొట్టును ఒడిసి భద్రంగా కాపాడుకునేలా అనంతపురం తాడిపత్రి నుంచి జలసిరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు100రోజుల ప్రణాళికలతో నీటి భద్రత....సాగునీటి సంఘాల బాధ్యతపై రైతులతో చర్చించి చెరువులు, సాగునీటి కాలువలు, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు పూర్తిచేస్తాం ఈనెల 15వ తేదీ వరకు సాగునీటి రంగం బలోపేతానికి ఏయే పనులు చేపట్టాలో గుర్తించి, అధికారులు తయారుచేసిన నివేదిక మేరకు ప్రాధాన్యత క్రమంలో పనులు గుర్తించి 70రోజుల్లో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలుఏ గ్రామంలో పనులు మంజూరైతే ఆ గ్రామస్థులే ఆ పనులు పూర్తి చేయాలి... ఆ ఫలితాన్ని వారే అనుభవించేలా 100రోజుల బృహత్తర కార్యక్రమానికి సీఎం గారు శ్రీకారం చుట్టారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ప్రకృతి ఇచ్చిన ప్రతి నీటిబొట్టు కూడా రైతులకు ఉపయోగపడాలి కానీ సముద్రంలో వృథాగా పోకూడదనే సంకల్పంతో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడతాంఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం కూడా సాగు, తాగునీటితో పుష్కలంగా కళకళలాడేలా నీటి భద్రత సంరక్షణ చర్యలు చేపడతాం...ప్రతి నీటిబొట్టును కాపాడుకునే పనులు చేపట్టి ప్రతి గ్రామంలో జలసిరులు కురిపిస్తాం

# పెదోడి పై పోలీస్ జులుం, ఇది ఒకరకంగా కర్ర పెత్తనమే

**- అన్నదాతాలను కన్నీరు పెట్టిస్తున్న ఖమ్మం ఇంజనీరింగ్ విభాగం అధికారులు**

**- ఉసురు తగలడం ఖాయమంటున్న బాధితులు**

**- గంగమ్మ గుడి ఎస్టిపి డ్రైనేజీ పనులపై కలెక్టర్ కు వినతి**








ఖమ్మం, నేటి శుభోదయ ::: పెదోడిపై పోలీసు జులుం చూపించిన సంఘటన సోమవారం ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. ఇది ఒక రకంగా కర్ర పెత్తనమే అని చెప్పక తప్పదు. అన్నదాతలకు న్యాయం చేయాల్సిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఖమ్మం నగరంలో కాలువల నిర్మాణం పేరుతో కన్నీళ్ళు తెప్పించిన సంఘటన ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారుతోంది. రైతులను ఇబ్బందులకు గురి చేసిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించిన జాడలు కనిపించికపోవడం శోచనీయం. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరం 16వ డివిజన్ పరిధిలోని గంగమ్మ గుడి ప్రాంతంలో జరుగుతున్న ఎస్టిపి డ్రైనేజీ పనులపై అభ్యంతరం చెబుతూ స్థానికులు గ్రీవెన్స్ డే లో సిపిఐ నాయకులు వరద నరసింహారావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వరదా నరసింహారావు మాట్లాడుతూ గంగమ్మ గుడి పక్క నుండి రావలసిన ఎస్టిపి పైపులైను శ్రీరామ్ నగర్ రోడ్డు నెంబర్ 13 లో ఉన్న ఇండ్లు మధ్య నుండి కొంతమంది అధికారులు , ప్రజాప్రతినిధులు ప్రభావంతో అధికారులు పనులలో మార్పులు చేసి కావాలనే తమ ఇండ్లు మధ్యన పైపులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ పైపులైను నిర్మాణాలను మార్చడంతో 16వ డివిజన్లోని రోడ్డు నెంబర్ 13 లో నివసిస్తున్న ప్రజలు తీవ్ర మనస్తాపం చెంది ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికే నిర్మించుకున్న ఇళ్ల మధ్య నుండి డ్రైనేజీ పైపులైను పోవటంతో తమ ఇల్లు కూలిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పైపులైను లకారం డ్రైనేజీ కాలువ పక్క నుండి దంసలాపురం చెరువులో కలిపేందుకు నిర్మిస్తున్న ఎస్టిపి పైపులైను గంగమ్మ గుడి వరకు వచ్చి అక్కడ నుండి కొంత దూరం కొనసాగుతూ పొలాల మధ్య నుండి నివాసం ఉంటున్న ఇళ్ల మధ్య నుండి వెళ్ళటం అధికారులు కావాలనే ఇలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ టి పి డ్రైనేజీ వ్యవస్థను నిర్మించేందుకు జరిగే పనులను వెంటనే ఆపివేయాలని కలెక్టర్ కి విన్నవించారు. ఇండ్ల మధ్య జరుగుతున్న పనులలో పెద్దపెద్ద బండరాళ్లను బాంబులు పెట్టి పేలుస్తున్నారని దీంతో సమీపంలోని ఇండ్లు బీటలు వారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న పాత కాలువ ద్వారా పైపులైను వేసినట్లయితే ఎవరికి కూడా నష్టం వాటిల్లదని అన్నారు. పాత మార్గం ద్వారా నిర్మించితే ఆ సమీపంలోని భూస్వామి తమ భూమి కోల్పోతాడని దానినీ మార్చి తమ ఇళ్ల మధ్యలోకి తీసుకురావడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఎవరికి నష్టం వాటిల్లకుండా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గతంలో ఉన్న కాలువ ద్వారా పైపులైను పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో బాధితులు బుంగ వెంకటరమణ, వాసం వీరభద్రం, స్థానికులు తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఈ కాలువ ఓ భూస్వామి తన భూమిలోకి రాకుండా అడ్డుకొని తనకు నచ్చిన రీతిలో కాలువ నిర్మాణం చేస్తే పెద్ద మొత్తంలో డబ్బును ఎర్ర చూపి రైతులకు, పెద వర్గాలకు అడుగు అడుగున అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఈ విషయం లో ఓ జిల్లా స్థాయి అధికారి రాష్ట్ర మంత్రిని సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే తమకు అనుకూలంగా వ్యవహరిస్తూ న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ముద్దాయికి ఐదేళ్ళ జైలు శిక్ష, 20వేలు జరిమానా

గుడివాడ, ఏప్రిల్ 6 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 110/2015 ఖ/ం 306 , 304 34 ఐపిసి సెక్షన్ 3 అండ్ 4 డీపీ యాక్ట్ కేసులో ఫిర్యాది అయిన సిమ్మసత్తి మరియమ్మ తన కుమార్తె అయిన అనూషను గుడివాడ రూరల్ మండలం వలివర్తిపాడు గ్రామానికి చెందిన బల్లవరపు సుబాకర్ రావు ఏ సుధాకర్ ఇచ్చి 3/7/2013న వివాహం చేసినట్లు వివాహము అనంతరం అధిక కట్నం కోసం భర్త అయిన బొల్లవరపు సుధాకర్ ఏసుభాకర్ అలాగే భర్త యొక్క రక్త బంధువులు అందరూ వేధించినట్లు అలాగే భర్త యొక్క అత్త మేరమ్మ మామ భాస్కరరావు మరిది ప్రభాకర్ రావు ఆడపడుచులు సుభాషిని, సుదాంజలి అనువార్లు అధిక కట్నం కోసం తన కుమార్తెను వేధించి తన కుమార్తె చావుకి కారణమైనట్లు తల్లి అయినా సిమ్మసత్తి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదును గుడివాడ తాలూకా పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ముద్దాయిలను కోర్టు నందు రిమాండ్ కొరకు హాజరపరచగా న్యాయమూర్తి ముద్దాయిలకు రిమాండ్ విధించినారు.

గుడివాడ డీఎస్పీ కేసును విచారించి సాక్షులను విచారించి చార్జి సీటును ఫైల్ చేసినారు తరువాత గుడివాడ రూరల్ సిఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు, గుడివాడ తాలూకా ఎస్సై ఎన్.చంటి బాబు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్.

కె .మోహన్ రావు సాక్షులందరినీ కోర్టు సకాలంలో హాజరు పరిచి గుడివాడ పీపీ కంభంపాటి రవి సాక్షాలు అందరి చేత సకాలంలో సక్రమంగా సాక్ష్యం చెప్పించినందున ముద్దాయి అయినా బొల్లవరపు సుధాకర్ అలియాస్ సుధాకర్ నేరం నిరూపితమైన నందున ముద్దాయికి సెక్షన్ 306 ఐపీసీ కింద 5 సంవత్సరాలు అలాగే 20 వేల రూపాయలు జరిమానా సెక్షన్ 498 ఐపీసీ కింద 2 సంవత్సరాలు జైలు శిక్ష 10 వేలు రూపాయలు జరిమానా కట్టనచో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష శిక్షను 11వ అదనపు జిల్లా జడ్జి జి .సుబ్రమణ్యం శిక్ష విధించినారు.

## ట్రైసైకిళ్లతో దివ్యాంగుల మోములో ఆనందం

**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 98 మందికి బ్యాటరీ ట్రైసైకిళ్లు**

నేటి శుభోదయ) :రూ.50.07 లక్షలతో ట్రైసైకిళ్లు అందించిన కంపెనీ సీఈఓ జన్మేజయ మహాపాత్రకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన సోమిరెడ్డి కేంద్ర ప్రభుత్వ సంస్థ సీఆర్సీ ఆధ్వర్యంలో మరో 87 ట్రైసైకిళ్ల పంపిణీకీ సన్నాహాలు ప్రధాన మంత్రి సూర్యఘర్ లో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ యూనిట్లు 4496 ఇళ్లకు రూ.53.95 కోట్లతో సోలార్ యూనిట్లు బిగించే కార్యక్రమానికి శ్రీకారం వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పండగ వాతావరణంలో కొనసాగిన రెండు కార్యక్రమాలు

## ప్రజావాణి కార్యక్రమంలో 32 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 06 నేటి శుభోదయ :సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.


నేటి శుభోదయ
జనరల్ న్యూస్
మంగళవారం - 07 - ఏప్రిల్ - 2026

## పాకిస్తాన్ పాటే పాడుతున్న కాంగ్రెస్ : మోడీ



గౌహతి : కాంగ్రెస్ పార్టీకి పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అస్సాంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం అస్సాం బార్పేట ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న మోడీ.. దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ పాటే పాడిందని ఆరోపించారు. కాంగ్రెస్, పాకిస్థాన్ సంబంధం ఇప్పటిది కాదని, ఎప్పటి నుంచో సాగుతున్నదని, ఇది జాతీయ భద్రతకు చాలా ప్రమాదకరమని ప్రధాని వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలో పవన్ ఖేరా, గువాహటిలో గౌరవ్ గొగోరు రెండు వేర్వేరు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారని, ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాకిస్థాన్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు తాము గుర్తించామని మోడీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించిందని, ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదని, ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెప్పారని ప్రధాని తెలిపారు. ఆదివారం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లలో పాకిస్థాన్ జోక్యం ఉందని మోడీ అన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి దూసుకువెళ్లిన కారు



న్యూఢిల్లీ : ఓకారు ఢిల్లీ అసెంబ్లీ ఆవరణలోకి దూసుకువెళ్లింది. మాస్క్ ధరించిన ఒక వ్యక్తి కారుతో అసెంబ్లీ ఆవరణలోకి దూసుకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2.00గంటల సమయంలో గేట్ నెం.2ను బద్దలు కొట్టుకుని కారు లోపలికి ప్రవేశించిందని అన్నారు. ఆ కారు ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉందని అన్నారు. డ్రైవర్ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు వెళ్లాడని, అక్కడ పూలు ఉంచి వెనుతిరిగినట్లు అసెంబ్లీ అధికారి ఒకరు తెలిపారు. అనంతరం డ్రైవర్ సహా ఇద్దరిని ఉత్తర ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి పలుమార్లు బాంబు బెదిరింపుల వచ్చిన సంగతి తెలిసిందే.

## మధ్యప్రాచ్య శాంతి కోసం కలిసి పనిచేద్దాం

### - చైనా- రష్యాలు ప్రతిన



బీజింగ్ : మధ్యప్రాచ్య శాంతి కోసం రష్యా - చైనాలు ప్రతినబూనాయి. హర్మూజ్ జలసంధి మూసివేత అనంతం ప్రాంతీయ స్థిరత్వానికి, ఇంధన సరఫరా గొలుసుకు ప్రమాదం కలిగించే పరిస్థితిని ఖండించడానికి, ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఒత్తిడి తేవడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తమ పదవులను ఉపయోగించుకోవాలని రష్యా- చైనాలకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలు అంగీకరించారు. వ్యూహాత్మక అంశాలపై రష్యాతో నిరంతర సంప్రదింపులు కొనసాగించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి తెలిపారు. రష్యా- చైనాలు చేసే ఉమ్మడి ప్రయత్నాల ద్వారా ప్రాంతీయ శాంతిని నెలకొల్పడం, స్థిరత్వాన్ని పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యాలని వాంగ్‌యి అన్నారు. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణ విస్తరణను నివారించడానికి, ఈ ప్రాంతంలోని దేశాల సమగ్రతను కాపాడటానికి రెండు ప్రధాన శక్తులు కలిసి రావడం.. వాటి ప్రభావం చాలా కీలకం. ఈ నేపథ్యంలో రష్యా- చైనాలు ప్రాంతీయ శాంతికి, ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి.

## ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దాడులు



అబుజా : ఆదివారం ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దుండగులు దాడులు జరపగా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి అవోన్ జిల్లా కౌన్సిలర్ మార్క్ బావా తెలిపిన వివరాల ప్రకారం.. మొదట నైజీరియాలో ప్రసిద్ధి చెందిన ఎసిడబ్ల్యు చర్చి, సెయింట్ అగస్టిన్స్ కాథలిక్ చర్చిలను గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చుట్టుముట్టారు. చర్చికి వచ్చిన వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల వల్ల ఏడుగురు మృతి చెందారు. గ్రామీణ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ల మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల భద్రతా దళాలకు త్వరగా ఈ ఘటనకు సంబంధించిన సమచారం అందలేదు. దీంతో దుండగులు రెచ్చిపోయారు. ఈ ఘటనపై నైజీరియా కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ (సిబిసిఎన్) విచారం వ్యక్తం చేసింది. కాగా, ఈ ఘటనపై సిబిసిఎన్ అధ్యక్షుడు మాథ్యూ మ్యాన్-ఓసోన్డొగోసో విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడానికి పేలవమైన పాలన కారణమని ఆయన తీవ్రంగా ఆరోపించారు. స్వార్థం, బంధుప్రీతి, మతతత్వం, దేశ ఉమ్మడి శ్రేయస్సుపట్ల నిజమైన నిబద్ధత లేకపోడమే ఈ పరిస్థితి కారణమని ఆయన విమర్శించారు. నైజీరియాలోని మధ్య, వాయువ్య ప్రాంతాలలో నిరంతరం మతపరమైన దాడులు జరుగుతూనే ఉంటాయి. సాహెల్ ప్రావిన్స్‌లోని ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న గ్రూపుల చర్యల వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

## శరద్‌పవార్, రామ్‌దాస్ అథవాలే రాజ్యసభ ఎంపీలుగా ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ : నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్ పవార్ రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈయనతో పాటు పశ్చిమబెంగాల్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల నుంచి 19 మంది నేతలు నేడు రాజ్యసభ ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేశారు. కొత్తగా ఎన్నికైన సభ్యులతో భారత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సి.పి రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయించారు. వీరిలో కేంద్రమంత్రి రామ్‌దాస్ అథవాలే, డిఎంకె నుంచి తిరుచి శివ, బిజెపికి చెందిన రామ్‌రావ్ వాడ్‌కుటే, మన్మోహన్ సమల్‌లు ఉన్నారు. అలాగే బిజెడికి చెందిన సంతృప్త్ మిశ్రా, బిజెడి- కాంగ్రెస్ మద్దతు ఉన్న దిలీప్ కుమార్ రే, డిఎంకెకు చెందిన కాన్‌స్టాండిన్ రవీంద్రన్, డిఎండిఎల్‌కు చెందిన ఎల్.కె సుధీష్, కాంగ్రెస్‌కు చెందిన క్రిస్టోఫర్ మణికం సహా పలువురు ఈరోజు ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేశారు. శరద్‌పవార్ సుదీర్ఘకాలంపాటు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. కాగా, దేశవ్యాప్తంగా మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ పది రాష్ట్రాలకు చెందిన 37 రాజ్యసభ ఎన్నిలకు మార్చి 16న పోలింగ్ జరిగింది. అదే రోజు ఫలితాలు వెలువడ్డాయి. ఇక రాజ్యసభకు ఎన్నికైన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఏప్రిల్ 10వ తేదీన రాజ్యసభ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# రీల్ కూడా వార్తే..

### ప్రభుత్వ నియంత్రణ పరిధిలోకి ఇన్‌ఫ్లుయెన్సర్లు
### ఐటీ నిబంధనలకు సవరణలు ప్రతిపాదించిన కేంద్రం
### అమలైతే పోస్ట్ చేసే ప్రతి విషయంపై పెరగనున్న నిఘా

వార్తలు, రాజకీయ సంబంధ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారా? రానున్న రోజుల్లో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాల్సిందే. ఐటీ నిబంధనలు--2021కి కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కొన్ని సవరణలను ప్రతిపాదించింది. ఇవి కార్యరూపంలోకి వస్తే యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను కూడా ప్రచురణకర్తలుగా పరిగణిస్తారు. అంటే వారు పోస్ట్ చేసే ప్రతి విషయంపై ప్రభుత్వ నిఘా, బాధ్యత పెరుగుతుంది.

క్రియేటర్లూ జాగ్రత్త..

వార్తలు, రాజకీయ సంబంధ పోస్టులను పంచుకునే యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లను ఇప్పటివరకు ప్రభుత్వం వార్తా సంస్థలుగా గుర్తించలేదు. దీనివల్ల టీవీ చానెళ్లకు ఉండే కఠిన నిబంధనలు వీరికి ఉండేవి కావు. ప్రతిపాదిత కొత్త సవరణల ప్రకారం ఏదైనా కంటెంట్‌ను 'తప్పు'అని ప్రభుత్వం భావిస్తే.. దాన్ని వెంటనే తొలగించే అధికారం ప్రభుత్వానికి పెరుగుతుంది. అంటే సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు క్రియేటర్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఏమిటీ కొత్త ప్రతిపాదన?

సమాచార సాంకేతికత (మధ్యవర్తిత్వ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నియమావళి) రెండో సవరణ నిబంధనలు--2026 కోసం కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదాను విడుదల చేసింది. దీనిపై ఏప్రిల్ 14 వరకు ప్రజల అభిప్రాయాలను కోరింది. సురక్షితమైన ఇంటర్నెట్‌ను నిర్మించడమే దీని లక్ష్యమని ప్రభుత్వం చెబుతుండగా.. విమర్శకులు మాత్రం ఇది సామాన్యుల డిజిటల్ వాక్ స్వాతంత్ర్యంపై ప్రభుత్వానికి అపరిమితమైన కొత్త అధికారాలను కట్టబెడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ ఈ ముసాయిదా నిబంధనలను డిజిటల్ నియంతృత్వంగా అభివర్ణించింది.




### పరిధిలోకి ఎవరు వస్తారు?

ఈ సవరణలు యూట్యూబర్లు, ఇన్‌స్టాగామ్ రీల్స్ క్రియేటర్లు, 'ఎక్స్'యూజర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లతో సహా ప్రైవేట్ వ్యక్తులు పోస్ట్ చేసే వార్తలు, రాజకీయ అభిప్రాయాలతో కూడిన కంటెంట్ ఐటీ నిబంధనలలోని 'పార్ట్--3'పరిధిలోకి వస్తాయి. గతంలో వృత్తిపరమైన మీడియా సంస్థలకు మాత్రమే పరిమితమైన మూడంచెల పర్యవేక్షణ విధానం ఇకపై వీరికి కూడా వర్తిస్తుంది.

### కొత్త నిబంధన ఏమిటి?

ప్రభుత్వం జారీ చేసే లిఖితపూర్వక వివరణలు, సలహాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలను సోషల్ మీడియా సంస్థలు కచ్చితంగా పాటించాలి. ఏదైనా ప్లాట్‌ఫాం నిరాకరిస్తే వాటికి ఉన్న 'సేఫ్ హార్బర్'రక్షణను ప్రభుత్వం రద్దు చేస్తుంది. సాధారణంగా సోషల్ మీడియాలో ఎవరో ఒకరు తప్పుడు పోస్ట్ పెడితే దానికి ఆ సంస్థను బాధ్యులను చేయకూడదనేది సేఫ్ హార్బర్ నిబంధన ఉద్దేశం. ఈ రక్షణ పోతే యూజర్లు చేసే ప్రతి తప్పుకు లేదా పెట్టే ప్రతి వివాదాస్పద పోస్ట్‌కు సదరు కంపెనీయే బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనివల్ల కోర్టు కేసులు, భారీ జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

### ఎంత సమయంలో తొలగించాలి?

నోటీసు అందిన 2--3 గంటల్లో ప్లాట్‌ఫాంలు సదరు కంటెంట్‌ను తొలగించాల్సి ఉంటుంది. 2021 నిబంధనల ప్రకారం గతంలో ఉన్న 24--36 గంటల సమయ పరిమితితో పోలిస్తే ఇది చాలా పెద్ద మార్పు.

### విస్తృత చర్యల్లో భాగమా?

ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రం డీప్‌ఫేక్స్, ఏఐ ద్వారా సృష్టించిన కంటెంట్‌పై కొన్ని నిబంధనలు తెచ్చింది. దీని ప్రకారం అలాంటి కంటెంట్ ఏఐతో రూపుదిద్దుకుందని లేబుల్ వేయడం, ఫిర్యాదు వచ్చిన వెంటనే త్వరగా తొలగించడం తప్పనిసరి చేశారు. ఇప్పుడు వస్తున్న కొత్త ఐటీ ప్రతిపాదన దీనికి తదుపరి దశ. ఆన్‌లైన్లో ప్రజలు మాట్లాడే లేదా పెట్టే పోస్టులపై ప్రభుత్వ పర్యవేక్షణను మరింత పటిష్టం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

# నేపాల్‌లో మారిందేమిటి?!



తిరుగుబాటు గాలి ఒకచోట పుట్టి చప్పున చల్లారిపోదు. అది సమస్య ఉన్నచోటకల్లా పోయి నిప్పు రాజేస్తుంది. శ్రీలంకలో ప్రజా ఉద్యమానికి జడిసి పాలకులు పదవులూ, ప్యాలెస్‌లూ వదిలి నిష్క్రమించిన తరహాలోనే బంగ్లాదేశ్‌లో కూడా యువజనం ధాటికి 2024 ఆగస్టులో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి హుటాహుటీన న్యూఢిల్లీకి చేరుకుని ఆశ్రయం తీసుకోక తప్పలేదు. ఈ రెండింటినీ చూసి కావొచ్చు... నేపాల్‌లో సైతం జెన్ జీ తరం నిరుడు సెప్టెంబర్‌లో అధికార పీఠాలను కదిలించారు. అక్కడ జరిగిన ఎన్నికల్లో శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు భిన్నంగా యువతరం రాజకీయాల్లోకొచ్చి విజయం సాధించారు. ప్రముఖ ర్యాపర్, కఠ్మాండు మేయర్ బాలేంద్ర షా ప్రధాని అయ్యారు. ఆయనతోపాటు అనేక కొత్త ముఖాలు పార్లమెంటులోకి అడుగుపెట్టాయి. ఆ రకంగా నేపాల్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. కానీ మాజీ ప్రధాని, సీపీఎన్(యూఎంఎల్) అధినేత కేపీ శర్మ ఓలిని శుక్రవారం అరెస్టు చేయడాన్ని గమనిస్తే శ్రీలంక, బంగ్లాదేశ్‌ల మాదిరి కాకుండా గత పాలకుల్ని వేధించటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనబడుతోంది. శ్రీలంకలో మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను నిరుడు అవినీతి ఆరోపణలపై అరెస్టు చేసిన సంగతి నిజమే అయినా, ఆ వెంటనే ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. బంగ్లాదేశ్‌లో అయితే వేధింపు రాజకీయాలకు తాను వ్యతిరేకమని కొత్త ప్రధాని తారిక్ రెహ్మాన్ ప్రకటించి ఇంతవరకూ విపక్ష నేతల జోలికి పోలేదు. హసీనాను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ఇప్పటికీ భారత్‌ను కోరుతున్న మాట వాస్తవమే అయినా, అదే పనిగా పేచీకి దిగే ఉద్దేశం ప్రస్తుతానికైతే దానికి ఉన్నట్టు కనబడదు. నేపాల్‌లో నిరుడు సెప్టెంబర్‌లో జరిగిన నిరసనోద్యమంలో 77 మంది ప్రాణాలు బలిగొన్న భద్రతా బలగాల కాల్పులకు కారణమన్న కేసులో శర్మ ఓలిని, అప్పటి హోంమంత్రి రమేష్ లేఖక్‌లను పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం జరిగిన నేపాల్ కొత్త కేబినెట్ తొలి సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకోవటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రత్యేక కోర్టు మాజీ న్యాయమూర్తి గౌరీ బహదూర్ కార్కి నేతృత్వంలోని విచారణ కమిషన్ నివేదిక ఆధారంగా ఈ అరెస్టులు జరిగాయి. నిజానికి ఆ కమిషన్ ఓలి అపరాధాన్ని నిర్ధారించలేదు. కానీ కాల్పులను ఆయనగానీ, లేఖక్‌గానీ ఆపలేకపోయారని తెలిపింది. నేపాల్‌లో ఉద్యమకాలంలో జరిగిన హింస తక్కువేమీ కాదు. పార్లమెంటు ఆవరణలో, కోర్టుల్లో గుంపులు జొరబడి విధ్వంసానికి దిగాయి. 65 మంది రాజకీయ నాయకుల, పలు వ్యాపారవేత్తల ఇళ్లు, అన్ని పార్టీల కార్యాలయాలు, జైళ్లు ఉద్యమకారుల ధాటికి దెబ్బతిన్నాయి. అలాంటి సందర్భాల్లో ఏ దేశంలోనైనా భద్రతాదళాలు మౌనంగా ఉండగలవా? అయితే ప్రదర్శకులను చెదరగొట్టే ఉద్దేశంతోకాక వారి ప్రాణాలు తీయ టానికే కాల్పులు జరిపారన్న ఆరోపణలపై అన్ని కోణాల్లోనూ విచారణ జరిపి కారకుల్ని శిక్షించాల్సిందే. కానీ కక్ష తీర్చుకోవటమే ముఖ్యమన్నట్టు ప్రవర్తిస్తున్న తీరే ఆశ్చర్యం కలిగిస్తుంది. రిపబ్లిక్ గా ఏర్పడ్డాక నేపాల్‌లో జరిగిన పరిణామాలకు అన్ని పార్టీల నేతలూ బాధ్యులే. రాచరికాన్ని ప్రజలెందుకు తరిమికొట్టారో గ్రహించక ఫిరాయింపులతో ప్రభుత్వాలను పడగొట్టడం, అవినీతికి పాల్పడటం అక్కడి నాయకులకు రివాజయింది. వీటన్నిటినీ చూసి తీవ్రంగా కలతచెందబట్టే జెన్ జీ తరం జూలు విదిల్చింది. అదొక్కటే కారణం కాదు. యువత ఉపాధి లేమితో తీవ్ర ఇబ్బందులకు లోనవుతోంది. కొలువులు దొరక్క నైరాశ్యంలో కూరుకుపోతోంది. ఇక ఆశ్రిత పక్షపాతం, అవినీతి, ఆర్థిక వ్యత్యాసాలు సరేసరి. అత్యధిక శాతం యువత పిడికెడు మెతుకుల కోసం భారత్ సహా పలు దేశాలకు వలసపోవటం, ఎంతోకొంత మిగిల్చి కుటుంబాలకు పంపటం మామూలే. అలా పంపుతున్న డబ్బే నేపాల్ జీడీపీలో అధిక శాతం ఆక్రమిస్తోందంటే ఆశ్చర్యం కలుగుతుంది. తయారీరంగ పరిశ్రమలపైనా, ఇతర ప్రాజెక్టులపైనా దృష్టి కేంద్రీకరిస్తే తమ పిల్లలు ఇక్కడే స్థిరపడటానికి అవకాశం ఉంటుందని అనేకులు ఎదురు చూస్తున్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవటానికి బదులు కక్ష రాజకీయాలతోనే పాలనకు శ్రీకారం చుట్టి తాను గత పాలకులకు భిన్నమేమీ కాదని బాలేంద్ర షా నిరూపించారు. తిరుగుబాటు స్ఫూర్తికి ఇది విఘాతం కలిగిస్తుంది.

# ఒంటరి మానవుడు ట్రంప్!



ఇరాన్‌తో యుద్ధం ముగిసే సమయానికి అమెరికా సర్వభ్రష్టమయ్యే సూచనలు కనబడు తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ సలహాను శిరసావహించి యుద్ధంలోకి దిగిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఆయనతో చెడినట్టు కథనాలొస్తున్నాయి. గత ఏలుబడిలోనూ, రెండోసారి వచ్చాక అవకాశం దొరికినప్పుడల్లా నాటోను కించపరుస్తూ వ్యాఖ్యలు చేస్తున్న ట్రంప్ తాజాగా ఆ సంస్థ నుంచి తప్పుకోవాలనుకుంటున్నట్టు బుధవారం ప్రకటించారు. ఇన్నేళ్లుగా తమను బహిరంగంగా దూషిస్తున్నా మౌనంగా ఉండిపోయిన దేశాలు, ఆయన మాట విని ఇరాన్‌తో అనవసర కయ్యానికి దిగదల్చుకోలేదని గత నెల రోజులుగా వాటి ప్రవర్తన చెబుతోంది. హోర్మూజ్ జలసంధి దిగ్బంధాన్ని బద్దలు కొడదాం రమ్మని పిలుపునిస్తే ఎవరూ కదలకపోగా... దీంతో మాకేమిటి సంబంధమని స్పెయిన్ నిలదీసింది. మొదట్లో సిద్ధపడినట్టే కనిపించిన జర్మనీ, ఫ్రాన్స్ చివరకు మౌనం పాటించాయి. డీగోగార్షియా సైనిక స్థావరాన్ని ఇవ్వబోమని యుద్ధం తొలినాళ్లలో తిరస్కరించిన బ్రిటన్ అటుతర్వాత అంగీకరించినా, ఇప్పుడు అది సైతం యుద్ధ నౌకలను పంపేదిలేదని చెబుతోంది. సైనిక విమానాలు ఇంధనం నింపు కోవటానికి అనుమతించబోమని ఇటలీ చెప్పగా, ఇజ్రాయెల్‌కు ఆయుధాలతో వెళ్లే విమా నాలను తమ గగనతలంలోకి రానీయబోమని ఫ్రాన్స్ ప్రకటించింది. ఇలా ఎవరికి వారు మొహం చాటేస్తుండగా నాటో నుంచి తప్పుకోవటం తప్ప దిక్కులేదని ట్రంప్ భావించ టంలో ఆశ్చర్యం లేదు. నాటో ఆవిర్భవించి 77 యేళ్లు కావస్తోంది. స్థాపిత ఉద్దేశాలు మరిచి ప్రపంచ వ్యాప్తంగా అనేకచోట్ల అమెరికా ప్రయోజనాలు నెరవేర్చటానికి ముందుకురికిన ఆ సంస్థ వల్ల గతమంతా నెత్తుటితో తడిసింది. ఇన్ని దశాబ్దాల్లోనూ చోటుచేసుకున్న యుద్ధాల చిట్టా తీస్తే చాలావరకూ నాటోయే దోషిగా తేలుతుంది. పూర్వపు సోవియెట్ యూనియన్ నుంచి ముప్పు ముంచుకురాబోతున్నదని బెదిరి స్థాపించిన ఈ కూటమికి ఇన్నేళ్లలో ఒక్కసారంటే ఒక్కసారి కూడా ఆ వైపునుంచి బెడద ఏర్పడింది లేదు. 1989లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక అప్పటి సోవియెట్ అధ్యక్షుడు గోర్బచెవ్ వార్సా కూటమిని రద్దుచేశాం గనుక, నాటోను కూడా రద్దు చేయమని కోరగా అందుకు అమెరికా, పాశ్చాత్య దేశాలు అంగీకరించలేదు. కనీసం దాన్లో తమను కూడా చేర్చుకోవాలని ప్రతిపాదించినా అవి తిరస్కరించాయి. పైపెచ్చు నాటోను 'ఒక్క అంగుళం' కూడా విస్తరించబోమని, రష్యా సరిహద్దు దేశాలను చేర్చుకునేది లేదని ఇచ్చిన వాగ్దానాన్ని ఉల్లంఘించాయి. ప్రపంచంలో పనికిమాలిన సంస్థ ఏమైనా ఉన్నదంటే అది నాటోయే. ప్రచ్ఛన్న యుద్ధం ముగిశాక దాన్ని శాంతిస్థాపక సంస్థగా మారిస్తే ప్రపంచంలో సహజ వనరుల వినియోగం గరిష్ఠంగా పెరిగి సైనిక వ్యయానికయ్యే ఖర్చంతా ఆదా అయి అవిద్య, నిరు ద్యోగం, అధిక ధరలు, ప్రాణాంతక వ్యాధులు సమసిపోయేవి. ఐక్యరాజ్యసమితికయ్యే వార్షిక వ్యయంతో పోలిస్తే నాటో ఖర్చు 400 రెట్లు ఎక్కువ! ఇందులో అత్యధిక శాతం సొమ్ము మారణాయుధాలకూ, సైనిక స్థావరాల నిర్వహణకూ ఖర్చవుతుంది. నాటో పేరు చెప్పి వివిధ యూరప్ దేశాల్లో తిష్టవేసిన సైన్యంలో అమెరికా సైనికుల సంఖ్యే దాదాపు 20 లక్షలు! మిగిలిన దేశాలకు చెందినవారి సంఖ్య అందులో సగం కూడా ఉండదు. నాటో నుంచి వైదొలగుతామని ట్రంప్ చెబుతున్న కబుర్లు ఉత్త బడాయి మాటలు.

అదే అమలైతే ఇంటిదారిపట్టిన లక్షలాదిమంది సైనికుల్ని పోషించలేక అమెరికా ఆర్థిక వ్యవస్థ చతికిల బడుతుంది. అది సజావుగా సాగాలంటే, డాలర్ పచ్చగా కళకళలాడాలంటే ప్రపంచంలో ఏదో మూల మారణాయుధం పేలాల్సిందే! 'ఒక దశ దాటాక యుద్ధంలో నీకు ఆసక్తి లేకపోయినా, యుద్ధానికి నీపై ఆసక్తి తగ్గదు' అని రష్యా విప్లవ సారథుల్లో ఒకరైన మార్క్సిస్టు సిద్ధాంతకర్త ట్రాట్స్కీ అంటాడు. కొరివితో తలగోక్కున్న చందంగా ఇరాన్‌పై అనవసర యుద్ధానికి దిగిన ట్రంప్‌కు దాన్నుంచి బయటపడటం ఎలాగో తెలియటం లేదు. అయినా రోజురోజుకూ పడిపోతున్న స్టాక్ మార్కెట్లను మాయజేయటం కోసం యుద్ధ విరమణ తథ్యమంటూ ప్రకటించటానికి ఆయన అలవాటుపడ్డారు. ఆ మాటెలా ఉన్నా ట్రంప్ బెదిరింపు నిజమై నాటో కనుమరుగైతే ప్రపంచం కాస్త ప్రశాంతంగా ఉంటుంది.

